

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 106 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 17, మార్చి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# ప్రాథమిక హక్కులను.. కాలరాస్తున్నారు

డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్









ప్రజల జీవన విధానంపై దెబ్బ కొడుతున్నారు

కఠినమైన సమస్యలను సృష్టిస్తున్నది ప్రభుత్వాలే

పేద ప్రజలే టార్గెట్ గా పనిచేస్తున్నారు

విపత్తు కాలాలను వెంటపడి మరీ తయారు చేస్తున్నారు

అతలాకుతులంలో దేశం ఉంటుండగా ఎన్నికలకు పోతున్నారు

ప్రజల హక్కులకు విలువలేదు

ప్రజాస్వామ్యాన్ని పనికట్టుకుని వెంటాడుతున్నారు

గ్యాస్ సిలిండర్ల కొరత బ్లాక్ మార్కెట్ దాందా కోసమేనా

యుద్ధం ప్రభావం అంటూ చిందిలేస్తున్నారు

దేశం మొత్తంలో పేదోనికి ఒక న్యాయం బలిసినోనికి ఒక న్యాయం : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

పేదలను ఇబ్బంది పెట్టడంలో ప్రభుత్వాలు పనికట్టుకొని పరిపాలిస్తున్నాయని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా హెచ్చరించారు.నాయకుల కుర్చీలకు కులం పిచ్చి పట్టినప్పుడు ప్రభుత్వ అధికారులకు అహం పెరిగినప్పుడు ఆ కుర్చీల కాళ్లు విరగ్గొట్టాల్సిన బాధ్యత సగటు సామాన్యుడిదేనంటూ  పక్కగా గుర్తు చేశారు. పేదలను అన్యాయం చేసి పేదలను మోసం చేసి రాజకీయంగా అభివృద్ధి చెందాలనుకోవడం అధికారికంగా వ్యాపారం చేయాలనుకోవడం ఊహకందని మోసం అన్నారు.ఒకవైపు దేశంలో భారీగా పెరిగిన సిలిండర్ ధరలను చూస్తుండగా ఎల్పిజి సిలిండర్ ధరపై 60 రూపాయలు కమర్షియల్ సిలిండర్ ధరపై 115 చేసిన కేంద్ర ప్రభుత్వం యుద్ధం పేరును అడ్డం పెట్టుకొని ఇంకెన్ని గ్రామాలు ఆడుతారో దేశ ప్రజలు గమనించలేకపోతున్నారన్నారు.మరోవైపు మతోన్మాదంతో మునిగితేలుతున్న ప్రజలందరూ భారతదేశం పూర్తిగా నశించి పోతుంటే మీడియాలో ముందు గగ్గోలు పెడుతూ మోడీ జపం పాడుతూ మొత్తుకుంటున్నారన్నారు.డబ్బు కంటే మానవత్వమే ముఖ్యమని నిరూపించుకుంటున్న నేటి దినాల్లో మనిషి ప్రాణం కన్నా డబ్బే ముఖ్యమని,స్వార్థం ముదిరిపోతూ దినదినం అభివృద్ధి చెందబడుతుందని గుర్తు చేశారు.నోట్ల రద్దు ముందు 2016లో చలామణిలో ఉన్న మొత్తం కరెన్సీ 18లక్షల కోట్లని నోట్ల రద్దు తర్వాత 2026 లో చలామణిలో ఉన్న మొత్తం కరెన్సీ 40 లక్షల కోట్లని దీనిబట్టి చూస్తే నోట్ల రద్దు ప్రభావం పేదల జీవితాలను ఎంత ఘోరంగా నాశనం చేసిందో దేశ ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.నోట్ల రద్దుతో సరైన వైద్య సౌకర్యాలు కల్పించుకోలేని పరిస్థితిలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలు లక్షల్లో, కోట్లల్లో ఉన్నాయన్నారు.ప్రస్తుతం భారతదేశ

- మిగతా 2లో..

## విద్యార్థినిపై దాడి అమానుషం

శ్రీవిద్య ఆత్మహత్యకు కారణాలేమిటి ?

లోతైన అధ్యయనంతో విచారణ చేపట్టాలి.


అధికారులను ఎదిరించి విద్యార్థినిలను పోలీస్ స్టేషన్ కు పంపించింది ఎవరు ?

మనస్థాపం చెందడం వల్లనే శ్రీవిద్యా ఆత్మహత్య చేసుకుంది- తల్లిదండ్రులు.

నా కూతురిపై దాడి చేయడమే కాకుండా దొంగతనం కేసు మోపడం వల్లే మనస్థాపానికి గురైంది- తల్లిదండ్రులు

సమగ్ర విచారణ చేపిస్తాం రిజిస్టర్ ఆచార్య  రామచంద్రం.

క్షేత్రస్థాయి నిజనిర్ధారణ కమిటీ వేసి విచారిస్తున్నాం రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం



2

## భారత్‌కు భారీ ఊరట..

క్షేమంగా ముంద్రా పోర్టుకు చేరుకున్న ? ఎల్పీజీ ట్యాంకర్ 'శివాలిక్'




7

## కాబూల్ ఆసుపత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడి.. 400 మంది మృతి!

2

## సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి క్లాస్



2



## నీటి కాలుష్య నివారణతోనే వాతావరణ రక్షణ

సైన్స్ పరిజ్ఞానం జియాలజీ తోనే సాధ్యం

దేశ పరిశోధనలో మార్పులు సంభవించాలి

సైన్స్ పరిశోధనలకు చక్కని ఉదాహరణ జియాలజి

వాతావరణ రక్షణలో జియాలజీ ప్రామాణికం

ప్రావిణ్యతతో కూడిన పరిశోధనలను పర్యావేక్షించాలి

జియాలజీ పరిశోధనలు దేశాన్ని మేలుకొలుపుతున్నాయి

కాకతీయ విశ్వవిద్యాలయం జియాలజీ విభాగంలో రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభం

7

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# విద్యార్థినిపై దాడి అమానుషం

శ్రీవిద్య ఆత్మహత్యకు కారణాలేమిటి ?
లోతైన అధ్యయనంతో విచారణ చేపట్టాలి.
అధికారులను ఎదిరించి విద్యార్థినిలను పోలీస్ స్టేషన్ కు పంపించింది ఎవరు ?
మనస్థాపం చెందడం వల్లనే శ్రీవిద్యా ఆత్మహత్య చేసుకుంది- తల్లిదండ్రులు.
నా కూతురిపై దాడి చేయడమే కాకుండా దొంగతనం కేసు మోపడం వల్లే మనస్థాపానికి గురైంది- తల్లిదండ్రులు
సమగ్ర విచారణ చేపిస్తాం రిజిస్టర్ ఆచార్య రామచంద్రం.
క్షేత్రస్థాయి నిజనిర్ధారణ కమిటీ వేసి విచారిస్తున్నాం రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం

హైదరాబాద్ / జై భీమ్ న్యూస్ :



కాకతీయ యూనివర్సిటీ విద్యార్థిని శ్రీవిద్య (21) ఆత్మహత్యపై పలు అనుమానాలను రేకెత్తిస్తున్నాయి విశ్వవిద్యాలయంలో చోటుచేసుకున్న విద్యార్థిని శ్రీవిద్య ఆత్మహత్య ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది. పెద్దమల్ల కృష్ణబాబు, అంజమ్మ దంపతుల కుమార్తె శ్రీవిద్య , విశ్వవిద్యాలయంలో ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ కెమిస్ట్రీ రెండో సంవత్సరం చదువుతోంది. హాస్టల్‌లోని గదిలో ఆమెతో పాటు ఉన్న సీనియర్ విద్యార్థినిలు ల్యాప్టాప్, బంగారం చోరీ చేశారంటూ శ్రీవిద్యపై ఆరోపణలు చేసినట్లు సమాచారం.రూమ్ లో శ్రీవిద్య పై దాడి చేసినట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దాడి ఘటన అనంతరం సీనియర్ విద్యార్థినీలు ఇంటిగ్రేటెడ్ బయోటెక్నాలజీ హెడ్ తో పాటు ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ హెడ్స్ లకు సమాచారం ఇవ్వడంతో మహిళా హాస్టల్ డైరెక్టర్ తక్షణమే సంఘటన స్థలానికి చేరుకొని గొడవను సర్దుమనిగించే విధంగా ప్రయత్నం చేస్తుండగా సీనియర్ విద్యార్థినీలు మహిళ డైరెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు తిరగబడి మాట్లాడినారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు తదనంతరం ఈ మేరకు ఈ నెల 2న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అనంతరం ఆమె తల్లి అంజమ్మ అక్కడికి చేరుకుని విచారణ అనంతరం శ్రీవిద్యను తమ స్వగ్రామానికి తీసుకెళ్లారు. అయితే, అవమానం మానసిక ఒత్తిడికి గురైన శ్రీవిద్య ఈ నెల 7న ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిందని తల్లిదండ్రులు తెలుపుతున్నారు.అట్టి ఆత్మహత్యయత్నాన్ని కుటుంబ సభ్యులు ఆలస్యంగా గుర్తించి మొదట స్థానికంగా, అనంతరం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. ఈ ఘటనపై శ్రీవిద్య తల్లిదండ్రులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. తమ కూతురిని హాస్టల్‌లోని సీనియర్ విద్యార్థినిలు శారీరకంగా దాడి చేయడమే కాకుండా, తప్పుడు దొంగతనం ఆరోపణలు మోపి మానసికంగా వేధించారని వారు తెలిపారు. ఈ అవమానం తట్టుకోలేకనే ఆమె ఆత్మహత్యకు పాల్పడిందని ఆరోపిస్తున్నారు. అదేవిధంగా, హాస్టల్ గదుల కేటాయింపు విషయంలో కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జూనియర్ విద్యార్థినిని సీనియర్లతో కలిసి ఒకే గదిలో ఎందుకు ఉంచారు? ఈ కేటాయింపు పాత డైరెక్టర్ హయాంలో జరిగిందా, లేక ప్రస్తుత డైరెక్టర్ అధికారుల కాలంలో జరిగిందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌ను సంప్రదించిన తల్లిదండ్రులు, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థినిపై దాడి జరిగినట్లు నిరూపితమైతే తప్పకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ఈ ఘటనలో రాగింగ్, మానసిక వేధింపులు, అధికారుల నిర్లక్ష్యం ఉన్నాయా అనే కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని విద్యార్థి సంఘాలు, ప్రజా సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి. శ్రీవిద్య చదువులో మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థిని కావడం, ఇంటర్మీడియట్‌లో గోల్డ్ మెడల్ సాధించడం ఈ ఘటనను మరింత విషాదకరంగా మార్చింది. ఉన్నత విద్య కోసం విశ్వవిద్యాలయానికి పంపిన తమ కుమార్తెను కోల్పోవడం తల్లిదండ్రులకు తీరని లోటుగా మిగిలింది. ఈ ఘటనపై పూర్తి నిజాలు వెలుగులోకి రావాలంటే స్వతంత్ర పారదర్శక విచారణ అవసరం ఉంది. బాధ్యులెవరో గుర్తించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విద్యార్థి సంఘాలు క్షేత్రస్థాయిలో డిమాండ్ చేస్తున్నాయి.విద్యార్థిని శ్రీవిద్య టెన్త్ ఇంటర్లలో గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థినిగా విద్యాపరమైన అంశాలను గమనించగా చదువుపరంగా ఎప్పుడూ మొదటి స్థానంలోనే ఉండేదని తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు.ప్రస్తుతం కేయూలో ఒక అజ్ఞాతశక్తి అధికారి అంటూ కేయూ హాస్టల్స్ డైరెక్టర్ల అనుమతి లేకుండా కేయూ పరిపాలన అధికారుల అనుమతులు లేకుండా సోషల్ మీడియాకు చెందిన వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసుకొని తనకు అనుకూలమైన విద్యార్థిని విద్యార్థులను గ్రూపులలో పొందుపరచుకొని రాజకీయాలు ఆడుతున్నాడని ప్రస్తుతం దాడికి పాల్పడిన విద్యార్థినిలు అలాంటి వాట్సప్ గ్రూపులలో ఏమైనా ఉన్నారా అంటూ అజ్ఞాతశక్తి వాట్సప్ గ్రూపుల విచారణ ఆధారంగా వెలుగులోనికి తేవలసి ఉందని అతనిపై విద్యార్థి సంఘాలు కేయూ వీసి రిజిస్ట్రార్లకు పలుమార్లు ఆధారాలతో కూడిన వినతి పత్రాలను ఇచ్చినప్పటికిని రవంతైన చర్యలు తీసుకోలేదని విద్యార్థి సంఘాలు తెలుపుతున్నాయి.పోలీస్ అధికారులు హాస్టల్స్ అలాట్మెంట్ రికార్డ్స్ ల ఆధారంగా రూమ్స్ అలాట్ చేసినది మొదలుకొని అన్ని కోణాల్లో విచారణ చేపట్టి బంగారు విద్యా తల్లి శ్రీవిద్యను పోగొట్టుకున్న తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

**కేయూ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం..**

శ్రీవిద్య మృతి పట్ల జరిగిన సంఘటనపై కేయూ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం స్పందిస్తూ తనతోపాటు కేయూ వీసి ఆచార్య ప్రతాపరెడ్డి, ప్రిన్సిపాల్ ఆచార్యటీ మనోహర్ పక్షాన శ్రీవిద్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.శ్రీవిద్య ఆత్మహత్యకు పాల్పడి మెరుగైన వైద్యాన్ని పొందుకొంటూనే హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో మరణించిందని తెలిసిన వెంటనే కెమిస్ట్రీ విభాగంలో జరుగుతున్న రెండు రోజుల జాతీయ సెమినార్లను నిలిపివేయడం జరిగిందని తెలిపారు.హాస్టల్స్ లో జరిగిన ఘటనపై సీనియర్ విద్యార్థినీలు శ్రీవిద్య మధ్య జరిగిన ఘర్షణపై సమగ్ర విచారణ నిమిత్తం ఉన్నతమైన కమిటీని నిర్వహించామని కమిటీ నిజనిర్ధారణ నివేదిక ఆధారంగా తప్పకుండా చర్యలు చేపడతామని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంఘటనల వెనుక ఎలాంటి వ్యక్తులు ఉన్న ఉపేక్షించేది లేదంటూ హెచ్చరికలు జారీ చేశారు.శ్రీవిద్య రూపంలో బంగారం లాంటి సైంటిస్టును పోగొట్టుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.పిల్లలు మనోవేదనకు లోనై ఆత్మహత్యలు చేసుకోకూడదని కోరారు.తక్షణ కర్తవ్యంలో భాగంగా హాస్టల్స్ పర్యవేక్షిస్తామని ఇప్పటికే కేయూ ఎస్ హెచ్ఓ పోలీస్ అధికారికి సమాచారం ఇచ్చామని పోలీసులు కూడా జరిగిన సంఘటన పట్ల క్షేత్రస్థాయి విచారణ చేస్తున్నారని శ్రీవిద్య తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.

# ప్రాథమిక హక్కులు కాలరాస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

1926 సంవత్సరంలో ఉంటుండగా దేశ నాయకులు 1950, 1960,1970,1980ఈ రకంగా చెప్పుకుంటూ పోతే పాతకాలపు రాజకీయ నాయకుల గురించి మాట్లాడుతూ దేశ బాగోగుల గురించి గానీ దేశ భవిష్యత్తు గురించి గానీ దేశ ప్రజల అభివృద్ధి కోసం గానీ ప్రభుత్వ సంక్షేమాల అభివృద్ధిపై దృష్టి పెట్టడం గాని ఏమాత్రం చేయడం లేదన్నారు.పైగా దేశాన్ని అభివృద్ధి పరుస్తున్నామంటూ చిన్న స్థాయి సోషల్ మీడియా మొదలుకొని ప్రధాన మీడియాలలో తెల్లారితే అదేపనిగా కచరా రాతలు రాయించుకుంటూ పోరంబోకు కూతలు కూయించుకుంటూ మీడియాలను సైతం ఏర్పరచుకొని ప్రజాస్వామ్యాన్ని పనికిరాని విధంగా ఖూనీ చేస్తున్నారని అన్నారు.ప్రజల ప్రాథమిక హక్కులను ప్రజల ప్రాథమిక సౌకర్యాలను కాలరాయడంలో ప్రభుత్వాలు ఎక్కడలేని ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.ప్రజల మనోభావాలతో సామాన్య ప్రజల జీవితాలతో ఏమాత్రం సంబంధం లేకుండాతో ప్రభుత్వాలు పరిపాలిస్తుండడం దేశంలో మొట్టమొదటిగా చూస్తున్నామన్నారు.కాలాన్ని బట్టి రంగులు మార్చే నాయకులు కాలాన్ని బట్టి రంగులు మార్చే అధికారులు కాలాన్ని బట్టి డబ్బు సంపాదనకు మరిగే అధికారులు కాలాన్ని బట్టి నాయకులకు అధికారులకు జేజేలు కొట్టే ప్రజలు ఉన్నంతకాలం సాధారణ ప్రజల జీవితం పూర్తిగా వెనుకబడిపోవడం తధ్యమన్నారు.మొత్తం మీదుగా ప్రజలను జీవితాలను సాశించాలనే దుర్బుద్ధి రాజకీయ నాయకుల్లో పెరిగిపోతున్న కొద్ది ఆస్తులు సంపాదించుకోవాలనే దురాశ ఎక్కువగా పెరుగుతుండడం శోచనీయం అన్నారు.ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెట్టిన ఎన్నికలు జరగకముందే ఎన్ని సీట్లతో బిజెపి గెలవబోతుందో దేశమంతా ప్రచారం జరుగుతుందంటే ప్రజాస్వామ్యాన్ని భారత రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం ఎంతలా శాసిస్తుందో దేశ ప్రజలు గమనించాలన్నారు.మతం ఉంటే చాలు మానవత్వం అవసరం లేదు కులం ఉంటే చాలు జీవన విధానాలతో పనిలేదు లేదు,డబ్బు ఉంటే చాలు నీతి, నిజాయితీగా బతకాల్సిన అవసరం లేదనేది ప్రస్తుత సమాజంలో విపరీతంగా పెరిగిపోయిందని సమాజాన్ని ఇంతలా దిగజార్చడానికి ఉవ్విళ్లాడుతున్న రాజకీయ నాయకులను చూస్తుంటే ప్రభుత్వాలన్నీ ఏకమై ప్రజలను బలవన్మరణాలకు పాల్పడేలా చేస్తున్నారే తప్ప ప్రజల జీవితాలను బాగుపరచలేకపోతున్నారని తీవ్రంగా హెచ్చరించారు.దేశ ప్రజల్లో చైతన్యం రావడం లేదంటూ ప్రధాన మీడియా సంస్థలు గావరపాటును ప్రదర్శిస్తూనే దేశంలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ పట్ల ఒక్క ప్రధాన మీడియా నిజాయితీగా మాట్లాడలేకపోతుండడం దేశాన్ని నాశనం కావాలని కోరుకోవడమే అన్నారు.ప్రభుత్వాల కాల పరిమితి చెల్లుబాటు అవుతున్న కొద్దీ నాయకులు భయాందోళనలు అస్పృశ్యత ఆనవాళ్లు కనిపిస్తాయని కానీ ప్రస్తుత రాజకీయాల్లో ఎన్ని నీతిమాలిన పనులు చేస్తే,ఎన్ని దుర్మార్గాలు తలపెడితే, ఎన్ని అసాంఘిక కార్యక్రమాలు చేస్తే,అంతటి గొప్ప శక్తులుగా ఎదుగు వచ్చును అనే భావన చాలామంది రాజకీయ నాయకులలో కొట్టోచ్చినట్టు కనిపిస్తుంది అన్నారు.ప్రజలు బాగుపడడం అనేది పక్కన పెడితే ప్రజలు బ్రతకగలరా అనే ప్రధాన ప్రశ్న దేశాన్ని వెంటాడుతుందని అలాంటి సందర్భంలో దేశంలోని ప్రాథమిక హక్కులని కాలరాయపడుతుంటే రాజకీయ నాయకులు ప్రజల జీవితాలపై అధికార పదవులనే కుర్చీలు వేసుకొని ప్రజల జీవితాలను అదిమివేస్తూ చలాయిస్తున్నారన్నారు.దేశంలో పెరిగిపోతున్న డ్రగ్స్ మాఫియాను చూస్తుంటే మత్తుగాళ్లంతా మద్యం మత్తులో మైకులు పట్టుకొని బ్రతుతున్నారని గుర్తు చేశారు.ప్రజలను సరైన తరికాలో పరిపాలించరాక నాయకులు అరాచకాలకు మరుగుతున్నారని తీవ్రంగా మందలించారు.అదే సమయంలో మతం అనే మాయ రోగపు ఆయుధాన్ని ప్రజలపై రుద్దుతూ గంటలకు కొట్టుకుంటూ నాట్యలాడుతూ ప్రజలను అగౌరవ పరుస్తున్నారని మొత్తం మీదుగా ప్రజల జీవితాలను శాసించడంలో ప్రజల ప్రాథమిక హక్కులను పారదోయడంలో ప్రభుత్వాలు చూపిస్తున్న భయంకరపు దుర్బుద్ధి దేశాన్ని అధోగతి పాలు చేస్తుందని దీన్నిబట్టి చూస్తే ప్రజల్లో మార్పు రావాలని మాట్లాడే ప్రతి ఒక్కరు ఎన్నికల నిర్వహణలో మార్పు రావాలని అటువైపుగా 145 కోట్ల ప్రజలు గళం విప్పాలని పిలుపునిచ్చారు.మన దేశాన్ని మనం రక్షించుకోకపోతే పాలకుల చేతిలో ప్రాణాలు పోగొట్టుకోక తప్పదన్నారు.రాజ్యాంగాన్ని శాసిస్తూ పరిపాలించే మూర్ఖపు బుద్ధి కలిగిన రాజకీయ నాయకులు ఉన్న నేటి దినాల్లో భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ఎంతైతే ప్రాముఖ్యమో భారత దేశ ప్రజలను రక్షించుకోవడం అంతే ప్రాధాన్యతనని గుర్తు చేశారు.పోరాడుతున్న ప్రతి ఒక్కరిని పొట్టణ పెట్టుకుంటున్న పాలకులు ఏదో ఒక రోజు ప్రాణం కోల్పోక తప్పదన్నది గుర్తుంచుకోవాలన్నారు.ప్రజల జీవితాలతో చెలగాటాలాలడం మానేసి ప్రజా సొమ్ముతో జల్సాలాడడం పూర్తిగా విస్మరిస్తూ ప్రజల సేవ కోసం ముందుకు సాగాలని అలా జరిగించడం కోసం ప్రజలందరూ రాజకీయ నాయకులను ప్రశ్నించాలని గుర్తు చేశారు.పోరాటంలో భాగంగా మాత్రమే మన హక్కులను మనం కాపాడుకోగలమని మొద్దు బారిన స్వభావాలను విడిచి మేలుకొలుపు స్వభావాలతో రాజకీయ నాయకుల భరతం పట్టాలని పిలుపునిచ్చారు.

# సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి క్లాస్

హైదరాబాద్, జైభీమ్ న్యూస్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు క్లాస్ తీసుకున్నారు. పలువురి తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. సీఎల్పీ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీలో, బయట అనవసర విషయాలు మాట్లాడవద్దని సూచించారు. సభకు అన్ని విధాలుగా ప్రిపేర్ అయి రావాలని అన్నారు. బయట చిట్‌చాట్‌లు మానివేయాలని అన్నారు. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలలోని సమస్యలను చెప్పుకోవడానికి మంత్రులు వారికి సమయం ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యేలు చెప్పే సమస్యలకు స్పందించాలని అన్నారు. ఇక నుంచి తాను కూడా ఎమ్మెల్యేలకు సమయం ఇస్తానని ముఖ్యమంత్రి అన్నారు. సభలో ప్రతిపక్షాల ప్రతి అంశానికి కౌంటర్ ఇవ్వాలని సూచించారు. ఇప్పటి సీఎల్పీ సమావేశానికి ఆరుగురు సభ్యులు రాలేదని ముఖ్యమంత్రి సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని అసహనం వ్యక్తం చేశారు. ఆరోగ్య సమస్యలు ఉంటే మాత్రం మినహాయించవచ్చని పేర్కొన్నారు. అసెంబ్లీకి ప్రతి ఒక్కరు హాజరు కావాల్సిందే అని స్పష్టం చేశారు. తాము ప్రవేశపెట్టనున్న ఈ బడ్జెట్ ఇన్నోవేటివ్‌గా ఉంటుందని, విద్య, వైద్యంకు ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. సభలో మాట్లాడే సమయంలో విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. బీఆర్ఎస్ హయాంలో జానారెడ్డి, మల్లు భట్టివిక్రమార్కలకు కూడా మైక్ ఇవ్వని సందర్భాలు ఉన్నాయని, కానీ తాము ప్రతిపక్షాలకు మాట్లాడే సమయం ఇస్తున్నామని అన్నారు. రాజకీయాల్లో మాట్లాడే మాటల వల్ల వ్యక్తిగత డ్యామేజీ ఏమో కానీ, వ్యవస్థపై ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు పార్టీ, ప్రభుత్వం లైన్‌లోనే స్పందించాలని సూచించారు.

# అసెంబ్లీకి కేసీఆర్ మళ్లీ దూరం

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



తెలంగాణ బడ్జెట్ సమావేశాల తొలిరోజే అసెంబ్లీలో రాజకీయ వేడి రాజుకుంది. బీఆర్ఎస్ అధినేత, ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఈసారి కూడా సభకు గైర్హాజరయ్యారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా ఆయన వస్తారని అందరూ భావించినా, కేసీఆర్ రాకపోవడం చర్చనీయాంశమైంది. మరోవైపు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కండువాలు, నల్ల బ్యాడ్జీలు ధరించి సభకు హాజరయ్యారు. బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు నేతృత్వంలో గులాబీ శ్రేణులు సభలో నినాదాలతో హోరెత్తించారు. గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగిస్తున్న సమయంలో ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా కాలుష్య కారక పరిశ్రమలకు సంబంధించిన 'హిల్ట్ పాలసీ'ని గవర్నర్ ప్రస్తావించగానే ఇది పెద్ద కుంభకోణమని హరీశ్‌రావు హిందీలో అరిచారు. పెట్టుబడుల సమ్మిట్‌పై గవర్నర్ చదువుతున్న అంశాలన్నీ అబద్ధాలని, ప్రభుత్వం ఆయనతో తప్పుడు మాటలు చెప్పిస్తోందని ఆరోపించారు. సభలో మరో ఆసక్తికర దృశ్యం కనిపించింది. బీఆర్ఎస్ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు ఏ పార్టీ కండువా లేకుండానే సభకు హాజరయ్యారు. వారంతా అధికార కాంగ్రెస్ సభ్యుల పక్కనే కూర్చోవడం విశేషం. కాంగ్రెస్, బీజేపీ సభ్యులు తమ పార్టీ కండువాలతో మెరవగా, మజ్లిస్ సభ్యులు సంప్రదాయ షేర్వానీలతో కనిపించారు. అసెంబ్లీ లాబీల్లో సొంత పార్టీ ఎమ్మెల్యేలకే చేదు అనుభవం ఎదురైంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసేందుకు వెళ్లిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మందుల సామేలు, కవ్వంపల్లి సత్యనారాయణలను గన్‌మెన్లు అడ్డుకున్నారు. సీఎం చాంబర్ వద్ద కూడా ఇలాంటి ఆంక్షలు ఉండవని, తమను లోపలికి వెళ్లనివ్వకపోవడంపై వారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అయితే అదే సమయంలో మరో ఎమ్మెల్యే విజయరమణారావును మాత్రం గన్‌మెన్లు అడ్డుకోకపోవడంతో అక్కడున్న

# కాబూల్ ఆసుపత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడి.. 400 మంది మృతి!



ఢిల్లీ, జై భీమ్ న్యూస్

ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్‌లో పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడులు పెను విషాదాన్ని మిగిల్చాయి. సోమవారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో మాదకద్రవ్యాల వ్యసనం నుంచి విముక్తి పొందేందుకు చికిత్స అందిస్తున్న 'ఒమిడ్ అడిక్షన్ ట్రీట్‌మెంట్ హాస్పిటల్' (రాఎఅస ాూ఺ఎఅష్ఆశీఅ ఎతీమ్ఫ్ఎవత్ ఎశీంజూఊ్ఖశ్రీ) లక్ష్యంగా పాక్ యుద్ధ విమానాలు క్షిపణులతో విరుచుకుపడ్డాయి. ఈ భీకర దాడిలో ఇప్పటివరకు 400 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 250 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని తాలిబన్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. 2,000 పడకల సామర్థ్యం కలిగిన ఈ భారీ ఆసుపత్రి భవనం దాడుల ధాటికి కుప్పకూలింది. దాడి జరిగిన సమయంలో వందలాది మంది రోగులు నిద్రలో ఉండటంతో ప్రాణనష్టం భారీగా జరిగింది. మృతుల్లో ఎక్కువ మంది పేద రోగులు, ఆసుపత్రి సిబ్బంది ఉన్నట్లు సమాచారం. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని, శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు రెస్క్యూ టీమ్స్ శ్రమిస్తున్నాయని అధికారులు తెలిపారు. పౌర ఆసుపత్రిపై దాడి చేయడం అంతర్జాతీయ నిబంధనలకు విరుద్ధమని, ఇది మానవత్వానికి వ్యతిరేకమైన నేరమని తాలిబన్ ప్రతినిధి హమ్దుల్లా ఫిత్రత్ మండిపడ్డారు. ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అయితే, తాము కేవలం ఉగ్రవాద స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నామని, పౌర ప్రాంతాలపై దాడులు చేయలేదని పాకిస్థాన్ ప్రభుత్వం బుకాయిస్తోంది. ఈ ఘటనతో ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరాయి. ఆసుపత్రి ధ్వంసమై వందలాది మంది అమాయకులు బలికావడంతో అంతర్జాతీయ సమాజం ఈ దాడులపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని స్థానిక మీడియా సంస్థలు వెల్లడించాయి.

# మంత్రి నారా లోకేశ్‌ను కలిసిన క్రైస్తవ మతపెద్దలు

విజయవాడ, జై భీమ్ న్యూస్



ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ క్యాథలిక్ బిషప్‌లతో సమావేశమయ్యారు. ఈ విషయాన్ని ఆయన స్వయంగా తన ట్విట్టర్ (ఎక్స్) ఖాతా ద్వారా వెల్లడించారు. గౌరవనీయులైన క్యాథలిక్ బిషప్‌లకు ఆతిథ్యం ఇవ్వడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ భేటీ సందర్భంగా సామాజిక సాధికారత కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలు, రాష్ట్ర అభివృద్ధిలో చర్చి పోషించాల్సిన పాత్రపై ప్రధానంగా చర్చించినట్లు లోకేశ్ తన పోస్టులో వివరించారు. దీంతో పాటు విద్య, ప్రాతినిధ్యానికి సంబంధించి బిషప్‌లు లేవనెత్తిన అంశాలపైనా చర్చలు జరిపినట్టు ఆయన తెలిపారు.

# సామాజిక తెలంగాణ సాధనకై అన్నాచెల్లెల పోరాటం

**తెలంగాణ జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత గారు, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ కలిసిన ఈ అన్నాచెల్లెల అనుబంధం రాజకీయ వ్యవస్థలో ఎలా ఉండాలో గుర్తుచేస్తూ,చేస్తున్న పోరాటం రాజకీయ వ్యవస్థలో కొత్త ఒరవడిని సృష్టించి వివిధ రాజకీయ పార్టీల నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తే విధంగా ప్రజా పోరాటాలు చేస్తూ రాజకీయ వర్గాల్లో ఈ అన్నాచెల్లెల స్ట్రాటజీ హాట్ టాపిక్ గా మారింది.**





**(ఖమ్మం జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ఉద్యమానికి ప్రారంభ పునాది ఎక్కడైతే జరిగిందో, అదే ఖమ్మం జిల్లాలో వెలుగుమట్ల సాక్షిగా ఈ అన్నా చెల్లెల అనుబంధం పురుడు పోసుకొని సామాజిక తెలంగాణకై, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమాన అవకాశాలు అందరికీ దక్కాలని దృఢ సంకల్పంతో ఆలోచిస్తున్న వీరి విధానమే, వీళ్ళ పోరాటాలే వీళ్లను అన్నాచెల్లెల అనుబంధానికి చేర్చింది. కవిత, విశారదన్ మహారాజ్ కాంబినేషన్ ఇలానే ఉంటే రానున్న 2029 సార్వత్రిక ఎన్నికల్లో విన్నింగ్ అయ్యే అవకాశాలు చాలా ముమ్మరంగా ఎక్కువగా కనిపిస్తున్నాయని విద్యావంతులు, మేధావులు, బుద్ధి జీవులు, రాజకీయవేత్తలల్లో చెక్కర్లు కొడుతున్న వార్తగా చూడవచ్చు. కవిత గారు 20 సంవత్సరాల పైన బడిన రాజకీయ జీవిత అనుభవంలో అనేక ఒడిదుడుకులు, అనేక కట్టుబాట్లు, ఒత్తిళ్లు అన్నింటిని ఎదిరించుకుంటూ ప్రజా జీవితం కై ప్రతిక్షణం తాను ముందుడుగు వేసింది.

**వెలుగుమట్ల సాక్షిగా...**

ఈ భారత దేశ చరిత్ర, సంస్కృతి భూమి తోనే ముడిపడి ఉంది. ఈనెల పైన జరిగిన ఎన్నో యుద్ధాలు, ఉద్యమాలు భూమి కోసం జరిగినవే. తెలంగాణ ప్రాంతం భారతదేశ చరిత్రలో భూమి- భుక్తి - విముక్తి పోరాటాలకు కేంద్ర బిందువుగా నిలిచింది. భూమి కోసం పోరాటం, భూదాన ఉద్యమం ఫలితంగా అక్కడక్కడ కొంత నిరుపేదలకు భూములు ఇచ్చారు.కానీ పేద ప్రజల కోసం ఇచ్చిన ఆ భూములు నేడు మళ్లీ ఆక్రమణకు గురి అవుతున్నాయి. తెలంగాణలోని ఖమ్మం జిల్లాలోని వెలుగుమట్ల ప్రాంతంలో జరిగిన సంఘటనలు ఇందుకు నిదర్శనం. పేదలకు ఇచ్చిన భూదాన్ భూములల్లో పేదలు నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేయడంతో ఒక్కసారిగా వాళ్లు నిరాశ్రయులుగా మారారు. గూడు చెదిరిపోయిన ప్రజల పక్షాన పోరాటం చేయవలసినటువంటి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వారు ఫోటోలకు ఫోజులు ఇచ్చి వెళ్లారు తప్ప ప్రభుత్వాన్ని నిలదీసింది ఎవరూ లేరు.. ఈ సందర్భంలోనే రాజా పోరాటాలు చేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షులు శ్రీమతి కల్వకుంట్ల కవిత గారు, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజు గారు ఇద్దరు కలిసి వెలుగుమట్ల బాధితుల కోసం నిరవధిక నిరాహార దీక్ష చేపట్టి, బాధితుల ఇండ్లు కూల్చేసిన చోటనే ఇండ్ల పట్టాలు ఇప్పించారు. ఈ అన్నా చెల్లెలు ఈ విధమైన పోరాటాలు చేస్తే రానున్న 2029 సార్వత్రిక ఎన్నికల్లో విజయం పొందవచ్చు అని రాజకీయ వర్గాల్లో గుసగుస నడుస్తుంది. జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రయత్నాలు మొదలుపెట్టారు రెండు దశాబ్దాల పైన ప్రజల మధ్యన ఉన్న కవిత తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ప్రజల సంస్కృతిని ఆత్మ గౌరవాన్ని కాపాడడానికి బతుకమ్మనెత్తుకొని ఊరూరా తిరిగి తెలంగాణ ప్రజల యొక్క ఆత్మ గౌరవాన్ని కాపాడింది.

**లక్ష కిలోమీటర్ల పైగా పాదయాత్ర చేసింది.**

టిఆర్ఎస్ పార్టీలో పార్లమెంటు సభ్యురాలుగా, శాసనమండలి సభ్యురాలుగా ఉన్నప్పటికీ తన యొక్క గలాన్ని నిత్యం ప్రజల పక్షాన వినిపిస్తూనే వచ్చింది. ఈ మధ్యకాలంలో బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ అయినప్పటినుండి ఒక్కరోజు కూడా ఖాళీగా లేకుండా జాగృతి జనంబాట కార్యక్రమంతో ప్రజా సమస్యల పైన తన దిక్కారా స్వరాన్ని వినిపిస్తూ సమస్యలను సఫలికృతం చేసే దశగా ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. యునైటెడ్ ఫ్రంట్ పులే ఏర్పాటుచేసి తెలంగాణలోని అన్ని బీసీ కులాల ప్రతినిధులతో కలిసి విద్య, ఉద్యోగ, రాజకీయాలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం అనేక ఉద్యమాలు, రైల్ రోకో సహా అనేక ప్రజా ఉద్యమాలు చేపట్టారు. ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ విశారదన్ మహారాజ్ మాభూమి పాదయాత్ర సహా అనేక ఉద్యమాలతో ఇప్పటికే పలుమార్లు తెలంగాణ ప్రాంతాన్ని చుట్టేశారు.. కవిత, విశారదన్ వీరిద్దరి ఆశయాలు ఒకే విధానంలో ఉండడం వల్ల తెలంగాణ ప్రాంతంలోని అట్టడుగు అనగారిన వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు యువతరానికి సామాజిక, ఆర్థిక, రాజకీయ అన్ని రంగాలలో ప్రాధాన్యత కల్పించాలని, కవిత ఉద్యమిస్తున్న విధానంతో పాటు, సమాజ్ పార్టీ అధ్యక్షులు విశారదన్ మహారాజ్ తో కలిసి ఈ అన్నా చెల్లెల అనుబంధం రాజకీయ శక్తుల పునరేకికరణ కోసం అడుగులు వేస్తున్నారని రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ చాతుర్వర్ణ వ్యవస్థలో దళితులు ఎంతగా అణచివేయబడ్డారో ఈ పితృస్వామ్య దేశంలో మహిళలు అంతకంటే ఎక్కువగా అణిచివేయబడినారు. అందుకు బెస్ట్ ఉదాహరణగా మనం కల్వకుంట్ల కవిత గారిని చెప్పవచ్చు. కవిత గారే గనుక మగపుట్టుక పుట్టి ఉంటే టిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ అయ్యేవారా? కవిత ఒక మహిళ కాబట్టి ఈ ఆదిపత్య పురుష ప్రపంచంలో, కవిత సంపన్న కులానికి చెందిన మహిళ అయినప్పటికీ అణచివేయబడ్డ మహిళనే. కన్న తండ్రి కెసిఆర్, తోడబుట్టిన అన్న కేటీఆర్ సొంత చెల్లెలను దూరం చేసుకుంటే ఈరోజు తెలంగాణ సమాజం కవిత గారిని సొంత ఆడబిడ్డగా హక్కున చేర్చుకున్నది.ఇదే క్రమంలో పోరాట పటిమతో,భావజాలంతో, ఆలోచనలతో విశారదన్ మహారాజ్, కవితల మధ్య ఏర్పడిన బంధమే ఈ అన్నాచెల్లెల అనుబంధం అని తెలంగాణ ప్రాంతంలో ముమ్మరంగా చర్చనీయాంశంగా దారి తీసింది.

- వ్యాసకర్త
డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం,
అధ్యాపకులు, కాకతీయ యూనివర్సిటీ, సెల్
9618473996

# ప్రజల గొంతుకగా నిలిచిన జర్నలిస్ట్ డోంగ్రీ రవీందర్‌కు ఇండియన్ లెజెండ్ అవార్డు



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, 16 మార్చి 2026 (జైభీమ్ న్యూస్)**

ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి సేవ చేస్తున్న టీఆర్ నైన్ టీవీ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డోంగ్రీ రవీందర్‌కు ప్రతిష్టాత్మక ఇండియన్ లెజెండ్ అవార్డు లభించింది. హైదరాబాద్ నగరంలోని ప్రముఖ సాంస్కృతిక వేదిక రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును ఆయనకు ప్రదానం చేశారు. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వ్యక్తులను గుర్తించి ప్రోత్సహించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ జ్యోతిష్యుడు, సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా డోంగ్రీ రవీందర్ ఈ గౌరవాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, సాహితీవేత్తలు, కళాకారులు, మీడియా ప్రతినిధులు పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా పాత్ర అత్యంత కీలకమని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సమాజం ముందుకు తీసుకువచ్చి అధికార యంత్రాంగాన్ని స్పందించేలా చేయడం జర్నలిస్టుల ప్రధాన బాధ్యతగా భావించబడుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు తాగునీటి కొరత, రహదారుల దుస్థితి, విద్యా సౌకర్యాల లోపం, వైద్య సేవల కొరత, ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను గుర్తించి వార్తల రూపంలో ప్రజల ముందుకు తీసుకువచ్చే పాత్ర మీడియాకు ఎంతో ముఖ్యమైనది. ఈ దిశగా డోంగ్రీ రవీందర్ తన జర్నలిజం ద్వారా గ్రామీణ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తున్నారు. చిన్న చిన్న గ్రామాల్లో జరుగుతున్న సమస్యలను కూడా గుర్తించి వాటిని వార్తల రూపంలో సమాజం ముందుకు తీసుకువస్తూ ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయన రాసిన అనేక కథనాలు అధికార యంత్రాంగాన్ని స్పందించేలా చేసి, తాగునీటి సమస్యలు, పాడైన రహదారులు, ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్లక్ష్యం, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత, ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది లేకపోవడం వంటి అనేక సమస్యలు పరిష్కారమయ్యేలా చేయడంలో కీలక పాత్ర పోషించాయి. జర్నలిజం కేవలం ఒక ఉద్యోగం కాదు, అది ఒక సామాజిక బాధ్యత అని భావిస్తూ డోంగ్రీ రవీందర్ నిర్భయంగా ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నారు. ఎలాంటి ఒత్తిడులు వచ్చినా నిజాన్ని చెప్పే ధైర్యంతో పనిచేస్తూ ప్రజల పక్షాన నిలిచే జర్నలిస్టుగా జిల్లాలో మంచి గుర్తింపు పొందారు. ఆయన కలం సమాజానికి ఉపయోగపడే విధంగా పనిచేస్తూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది. డోంగ్రీ రవీందర్‌కు ఇండియన్ లెజెండ్ అవార్డు లభించిన సందర్భంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, మేధావులు, మీడియా ప్రతినిధులు ఆయనను అభినందించారు. ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టుకు ఈ గౌరవం రావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. అవార్డు స్వీకరించిన అనంతరం డోంగ్రీ రవీందర్ మాట్లాడుతూ ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం ఒక జర్నలిస్టుగా తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఈ అవార్డును ప్రజలకే అంకితం చేస్తున్నానని, భవిష్యత్తులో కూడా ప్రజల పక్షాన నిలుస్తూ సమాజానికి ఉపయోగపడే వార్తలను అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు... కేసీఆర్ అభినందనలు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ప్రముఖ కవి, విమర్శకుడు, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ నందిని సిధారెడ్డిని అత్యున్నత 'కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు - 2025' వరించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. కేంద్ర సాహిత్య అకాడమీ ప్రకటించిన వార్షిక పురస్కారాల్లో తెలుగు విభాగంలో ఆయన రాసిన 'అనిమేష' అనే దీర్ఘ కవితా సంపుటికి ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా సిధారెడ్డిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అభినందించారు. తెలంగాణ అస్తిత్వాన్ని, మట్టి వాసనను తన సాహిత్యంలో అక్షరబద్ధం చేసిన అరుదైన కవి సిధారెడ్డి అని కొనియాడారు. ముఖ్యంగా కరోనా సంక్షోభం సమయంలో మానవ సంబంధాల్లో వచ్చిన మార్పులను 'అనిమేష' ద్వారా కళ్లకు కట్టినట్టు చూపించారని ఆయన ప్రశంసించారు. కేటీఆర్, హరీశ్ రావు, దేశపతి శ్రీనివాస్ వంటి ప్రముఖులు కూడా నందిని సిధారెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు.

# సమాజానికి సేవలందించిన ముగ్గురికి శాంతిదూత అవార్డులు




**హన్మకొండ, 16 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

సమాజంలో శాంతి, సేవా భావాలను పెంపొందించేందుకు విశేష కృషి చేస్తున్న వ్యక్తులను గౌరవించే ఉద్దేశంతో వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ వరంగల్ శాఖ ఆధ్వర్యంలో శాంతిదూత అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఆదివారం రాత్రి హనుమకొండ వడ్డేపల్లిలోని జీఎంఆర్ బృందావన్ అపార్ట్‌మెంట్స్ లాన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలు రంగాలకు చెందిన ప్రముఖులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై అవార్డు గ్రహీతలను అభినందించారు. ఈ సందర్భంగా హనుమకొండకు చెందిన రిటైర్డ్ ప్రిన్సిపల్ వి. దయాకర్ రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ తూడి రాం రెడ్డి, ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యులు తాడూరి రేణుక -- అజయ్ కుమార్ దంపతులకు "శాంతిదూత అవార్డులు" అందజేశారు. విద్య, వైద్య సేవలు, సాంస్కృతిక రంగాల్లో సమాజానికి చేసిన సేవలను గుర్తిస్తూ ఈ అవార్డులు ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ సమాజంలో శాంతి, సహనం, సేవా భావాలు పెంపొందాలంటే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న వ్యక్తులను గుర్తించి గౌరవించడం ద్వారా యువతకు స్ఫూర్తి కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ వరంగల్ శాఖ అధ్యక్షురాలు పొన్నాల సంయుక్త, ప్రధాన కార్యదర్శి పగడాల సరళ, శాంతిదూత అవార్డుల రూపశిల్పి మహమ్మద్ సిరాజుద్దీన్, కాకతీయ విశ్వవిద్యాలయం చరిత్ర పూర్వ ఆచార్యులు ప్రొఫెసర్ విజయబాబు, ఆచార్యగూడ నరసింహమూర్తి, రవికుమార్, జీఎంఆర్ బృందావన్ అపార్ట్‌మెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి స్వర్ణ కుమార్, కోశాధికారి డి. నవీన్ కుమార్, నాగ కుమారి, మమత, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో అవార్డు గ్రహీతలను నిర్వాహకులు సన్మానించి అభినందనలు తెలిపారు. సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందించేందుకు వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తుందని వారు తెలిపారు.

# మోడీ ప్రభుత్వం వైఫల్యంతోనే చమురు సంక్షోభం

**అమెరికా సామ్రాజ్యవాద కాంక్షతోనే యుద్ధం**
**పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలను కేంద్రం నియంత్రించాలి**
**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**
**హనుమకొండలో సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా**






**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వైఫల్యంతోనే దేశంలో చమురు సంక్షోభం నెలకొందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. సోమవారం గ్యాస్, పెట్రోల్ ధరలను తగ్గించాలని, చమురు సంక్షోభాన్ని నివారించాలని డిమాండ్ చేస్తూ హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాళీ గ్యాస్ సిలిండర్ లతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేడు నెలకొన్న ఈ సంక్షోభం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న దూరదృష్టి లేని విధానాలు, తప్పుడు ప్రాధాన్యతల యొక్క ప్రత్యక్ష ఫలితం అన్నారు. ప్రభుత్వం తన విదేశాంగ విధాన ఎంపికల పరిణామాలను, భారతదేశ ఇంధన భద్రత, సరఫరాపై వాటి ప్రభావాన్ని అంచనా వేయడంలో విఫలమైందన్నారు. వినియోగదారులను రక్షించడానికి బదులుగా, ఆ భారాన్ని పూర్తిగా ప్రజలపై పడేలా చేసిందని, ఈ వైఫల్యాల పరిణామాలను ఎదుర్కోలేక, ప్రధానమంత్రి ఉపశమనం కల్పించడం కంటే ప్రతిపక్షంపై దాడి చేయడంలో బిజీగా ఉన్నారని అన్నారు. ఎల్పీజీ ధరల పెరుగుదలను, లక్షలాది మంది సాధారణ కుటుంబాలను ఇబ్బందుల్లోకి నెట్టే పెరుగుతున్న సరఫరా కొరతను భారత కమ్యూనిస్ట్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. గృహ సిలిండర్లపై రూ. 60, వాణిజ్య సిలిండర్లపై రూ. 115 పెరుగుదలతో పాటు అనేక ప్రాంతాలలో లభ్యత లేకపోవడంతో, వంట గ్యాస్ పొందడానికి ప్రజలు మండే ఎండలో పొడవైన క్యూలలో నిలబడవలసి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్పీజీ శ్రామిక కుటుంబాలకు ఒక ప్రాథమిక అవసరం అయినప్పటికీ మోడీ ప్రభుత్వ వైఫల్యంతో దానిని రోజువారీ పోరాటంగా మార్చిందన్నారు. వాణిజ్య సిలిండర్లపై ఆధారపడిన చిన్న తినుబండారాలు, టీ స్టాళ్లు, ధాబాలు, రెస్టారెంట్లపై కూడా దీని ప్రభావం తీవ్రంగా ఉందన్నారు. అలాగే అమెరికా సామ్రాజ్యవాద కాంక్షతోనే యుద్ధం కొనసాగుతుందని, యుద్ధాన్ని నివారించడానికి భారత్ తో సహా ప్రపంచ దేశాలు కృషి చేయాలని అన్నారు. భారత దేశం చమురు కొనుగోలు చేయడానికి అమెరికా సహా ఏ దేశం అనుమతి అవసరం లేదని, ఈ విషయంలో భారత దేశం సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి పాల్గొన్నారు....

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# తలసీమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం

**రక్తదానం చేసే ప్రాణదాతలు కావాలి: కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**



**హన్మకొండ, 16 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా ఖజానా శాఖ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం జిల్లా పరిపాలన--ట్రెజరరీ శాఖ ఆధ్వర్యంలో తలసీమియా బాధితులను ఆదుకునేందుకు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు చాహత్ బాజ్ పాయ్ హాజరై రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేసిన దాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ రక్తదానం మానవత్వానికి అందించగల అత్యున్నత సేవలలో ఒకటని అన్నారు. ఒక యూనిట్ రక్తం అనేక అమూల్యమైన ప్రాణాలను కాపాడగలదని తెలిపారు. ముఖ్యంగా వేసవి కాలంలో రక్త బ్యాంకుల్లో రక్తం కొరత ఎక్కువగా ఉంటుందని, అదే సమయంలో అనేక మంది రోగులు రక్తంపై ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా థలసీమియా, సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న రోగులు తరచూ రక్త మార్పిడి అవసరం పడుతుందని, వారికి రక్తం కేవలం అవసరం మాత్రమే కాకుండా ప్రాణాధారమని చెప్పారు. ఈ నేపథ్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, అవసరమైన వారికి సమయానికి రక్తం అందేలా చూడడంలో రెడ్ క్రాస్ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. యువత, సేవా సంస్థలు, ఎన్‌జీవోలు ముఖ్యంగా వేసవి కాలంలో తరచూ రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమాజంలో మంచి మార్పు తీసుకురాగల శక్తి యువతలో ఉందని, రక్తదానం పూర్తిగా సురక్షితమైనదని తెలిపారు. ఒకరి ప్రాణాన్ని కాపాడుతున్నామనే ఆనందం అపారమైన తృప్తిని ఇస్తుందని, అందరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, బిళ్ళ రమణారెడ్డి, జిల్లా ఖజానా శాఖ అధికారి అకవారం శ్రీనివాస్ కుమార్, టీఎన్జీవో ప్రెసిడెంట్ ఆకుల రాజేందర్, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్ మోహన్ రావు, ఉద్యోగ సంఘ నేతలు బైరి సోమయ్య, డా. ప్రవీణ్, రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, కోలా రాజేష్ కుమార్, మాధవ రెడ్డి, లక్ష్మీ ప్రసాద్, విజయలక్ష్మి, కిరణ్, శ్యామ్ సుందర్, ఫణికల రాజేష్, ఎంఆర్‌ఓలు బావు సింగ్, జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఖజానా శాఖ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, అన్వర్, చంద్రశేఖర్, దయాకర్, ప్రసాద్, ఉదయ్ భాస్కర్ తదితరులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు.

# అసెంబ్లీలో 'వందేమాతరం' రగడ

**ఎంఐఎం సభ్యుల బాయ్‌కాట్.. బీజేపీ నిప్పులు!**




**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తొలిరోజే 'వందేమాతరం' గేయాలాపన వివాదానికి కేంద్రబిందువైంది. జాతీయ గేయం ఆలాపన జరుగుతున్న సమయంలో ఎంఐఎం (వీ×వీ) సభ్యులు సభను బహిష్కరించడం రాజకీయ దుమారానికి దారితీసింది. అధికారిక కార్యక్రమాల్లో వందేమాతరం విధిగా ఆలపించాలన్న కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. సోమవారం ఉభయ సభల ప్రారంభంలో 'జయ జయహే తెలంగాణ' గీతం తర్వాత వందేమాతరం ఆలపించారు. వందేమాతరం ఆలాపన మొదలు కాగానే ఎంఐఎం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మౌనంగా సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. అయితే యాకుత్‌పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్, ఎమ్మెల్సీ మీర్జా రియాజుల్ హసన్ ఎఫెందీ మాత్రం సభలోనే ఉన్నారు. మరో ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్ గేయం పాడుతున్నప్పుడు తన కుర్చీలోనే కూర్చుండిపోయారు. పక్కనే ఉన్న బీజేపీ సభ్యుడు లేచి నిలబడాలని సూచించగా, ఆయన కూడా సభ నుంచి బయటకు వెళ్లడం గమనార్హం. తిరిగి జాతీయ గీతం 'జనగణమన' ఆలాపన సమయంలో మజ్లిస్ సభ్యులంతా లోపలికి వచ్చారు. మజ్లిస్ సభ్యుల వైఖరిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు తీవ్రంగా స్పందించారు. వందేమాతరం ఆలాపనను బహిష్కరించడం హేయమైన చర్య అని, వారి విధేయత ఎవరి పట్ల ఉందో దేశ ప్రజలు గమనిస్తున్నారని 'ఎక్స్' వేదికగా విమర్శించారు. పార్లమెంటులో 'జై పాలస్తీనా' అని నినాదాలు చేసిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదని ఆయన గుర్తు చేశారు. మరోవైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా మజ్లిస్ ఎమ్మెల్యేల తీరుపై మండిపడ్డారు. ఇది భరతమాత ఆత్మకు, జాతీయ గేయానికి జరిగిన అవమానమని, ఇటువంటి చర్యలు సిగ్గుచేటని ఆయన వ్యాఖ్యానించారు.

# పదోన్నతి పొందిన అధ్యాపకులకు సన్మానం



**హన్మకొండ, 16 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల (స్వయంప్రతిపత్తి), హనుమకొండలో పదోన్నతి పొందిన నలుగురు అధ్యాపకులకు కళాశాల స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో అభినందన సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో కెమిస్ట్రీ విభాగానికి చెందిన డా. ఎం. ప్రశాంతి అసోసియేట్ ప్రొఫెసర్ పదవి నుంచి ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందినట్లు తెలిపారు. అలాగే అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా ఉన్న డా. ఆర్. లక్ష్మీకాంతం (తెలుగు), డా. జి. రాజు (కామర్స్), డా. టి. మహేష్ (జువాలజీ) లు అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందారని పేర్కొన్నారు. ఈ పదోన్నతులకు కళాశాల విద్య కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఇది కళాశాలకు గర్వకారణమని, వారి సేవలు విద్యా వ్యవస్థకు ఎంతో విలువైనవని అభినందించారు. సన్మానితులు మాట్లాడుతూ ఈ కళాశాలలో పనిచేస్తూ పదోన్నతి పొందడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. తమకు సన్మానం చేసిన కళాశాల ప్రిన్సిపాల్, స్టాఫ్ క్లబ్ సభ్యులు, అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. తమ ఉద్యోగ జీవన ప్రయాణంలో ఎదుర్కొన్న అనుభవాలను, తమకు సహకరించిన అందరికీ కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లకు శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానించారు. అదే విధంగా కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అరవై వసంతాల జన్మదిన వేడుకల సందర్భంగా సిబ్బంది, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ మరియు అకాడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం. అరుణ, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, స్టాఫ్ క్లబ్ సభ్యులు, విభాగాధిపతులు, అధ్యాపకులు, పీడీ సుజాత, ఎస్. మధు, లకన్ సింగ్, సామ్యూల్ ప్రవీణ్ కుమార్, శ్రీలత, రత్నమాల, మమత, రాజేశ్వరి, కవిత, పద్మ, సువర్ణ, రమేష్ కుమార్, రాంరెడ్డి, బాలరాజు, ఉదయశ్రీ, సారంగపాణి, సునీత, రాజిరెడ్డి, జ్యోతిర్మయి, జ్యోతి, సుభాషిణి తదితర బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ యూనివర్సిటీ రెజ్లింగ్ పోటీలకు కేయూ మహిళా జట్టు ఎంపిక



**హన్మకొండ, 16 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ, మార్చి 15: కాకతీయ యూనివర్సిటీ మహిళల రెజ్లింగ్ జట్టు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు ఎంపికైనట్లు యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ప్రొఫెసర్ వై. వెంకయ్య తెలిపారు. ఈ పోటీలు 2025--2026 విద్యా సంవత్సరానికి సంబంధించినవిగా హర్యానా రాష్ట్రంలోని కురుక్షేత్ర యూనివర్సిటీ ఆధ్వర్యంలో మార్చి 17 నుంచి 23 వరకు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు కాకతీయ యూనివర్సిటీ తరఫున మొత్తం తొమ్మిది మంది మహిళా విద్యార్థినులు ఎంపికయ్యారు. వారిలో కిట్స్ వరంగల్‌కు చెందిన సుమయ్య తబస్సుం, బి.ప్రణవి, టీజీటీడబ్ల్యుఆర్‌డీసీ కేటీడీఎం కళాశాలకు చెందిన ఐ.సానియా, ఏ.మౌనిక, నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన జె.సిరి, హనుమకొండ కాకతీయ డిగ్రీ కళాశాలకు చెందిన జె.చిన్ని, కె.నిహారిక, కోతగూడెం టీటీడబ్ల్యుఆర్‌డీసీకి చెందిన కె.రేణుక, హనుమకొండ పింగళి ప్రభుత్వ కళాశాలకు చెందిన ఎస్.కే.రుబియా ఉన్నారు. ఈ మహిళల రెజ్లింగ్ జట్టుకు నర్సంపేట మాత్రుశ్రీ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం.కె. రాజు కోచ్-కమ్-మేనేజర్‌గా వ్యవహరించనున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థినులకు యూనివర్సిటీ అధికారులు అభినందనలు తెలియజేస్తూ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి యూనివర్సిటీకి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ప్రజావాణి వినతులను వేగవంతంగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**ప్రజావాణి కార్యక్రమంలో 170 అర్జీలు స్వీకరణ**

**హన్మకొండ, 16 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**




ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన వినతులను వేగవంతంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అధికారులు కలిసి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు కలెక్టర్‌కు అర్జీలు అందజేసి తమ సమస్యలను వివరించారు. ప్రజలు సమర్పించిన వినతిపత్రాలను జిల్లా కలెక్టర్ ఓపికగా విని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలు, సంక్షేమ పథకాలు, పెన్షన్లు, నివాస స్థలాలు, ఇతర పరిపాలన సంబంధిత సమస్యలపై ప్రజలు మొత్తం 170 వినతులను సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలను నేరుగా వినిపించుకునే వేదికగా ఉండటంతో సంబంధిత జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని పూర్తిగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డి, హనుమకొండ మరియు పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, డిఆర్డీవో మేన శ్రీను, జడ్పీ సీఈవో శేషాద్రి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాల సబ్సిడీ

**దరఖాస్తులకు ఆహ్వానం**

**హన్మకొండ, 16మార్చి 2026(జై భీమ్ న్యూస్)**



జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘములి., హనుమకొండ

పత్రికా ప్రకటన

2025-26 S.C. కార్యాచరణ ప్రణాళిక క్రింద హనుమకొండ జిల్లాలో నివశిస్తున్న అర్హులైన ఎస్సీ నిరుద్యోగ యువతీ యువకుల నుండి ఈ క్రింద పేర్కొన్న స్వయం ఉపాధి పథకాల కోసం దరఖాస్తులను కార్యనిర్వాహక సంచలకులు, జిల్లా షె.కు.సే.స.అ.సం.లి., హనుమకొండ గారి కార్యాలయము లో తేది. 24-03-2026 సాయంత్రం 5.00 గంటల లోపు సమర్పించవలసినదిగా కోరాసైనాది.

| Sl. No. | Name of the Unit | Unit cost |
|---|---|---|
| 1 | ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు )EV 2-Wheeler) | 1,00,000 |
| 2 | ఏలక్ట్రిక్ త్రి వీలర్ (EV 3-Wheeler). | 3,00,000 |
| 3 | సోలార్ యూనివర్సల్ పంప్ సెట్లు.(Unit cost ranging from Rs. 3.00 Lkhs to Rs. 7.00 Lakhs) | |

ముఖ్య నిబంధనలు:

- ఆదాయ పరిమితి: దరఖాస్తుదారుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంలో ₹1,50,000/-, పట్టణ ప్రాంతంలో ₹2,00,000/- మించకూడదు.
- వయస్సు: 21 నుండి 50 సంవత్సరాల మధ్య ఉండాలి (వ్యవసాయ ఆధారిత పథకాలకు 60 ఏళ్ల వరకు మినహాయింపు).
- గత 5 ఏళ్లలో ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందిన వారు, మరియు దళిత బంధు లబ్దిదారులు ఈ పథకానికి అనర్హులు.

దరఖాస్తు విధానం:అర్హత కలిగిన అభ్యర్థులు వెంటనేOBMMSఆన్‌లైన్ పోర్టల్ (https://tgobmmsnew.cgg.gov.in) ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ఆన్‌లైన్ దరఖాస్తు పూర్తయిన తర్వాత, దరఖాస్తు కాపీతో పాటు సంబంధిత ధృవీకరణ పత్రాలను (ఆధార్, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, రేషన్ కార్డు, ఫోటో మొదలైనవి)పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీలను హనుమకొండ జిల్లా కార్యనిర్వాహక సంచాలకులు, ఎస్సీ కార్పోరేషన్ (జిల్లా షె.కు.సే.స.అ.సం.లి.,) కార్యాలయంలో అందజేయాలని కోరడమైనది. మరిన్ని వివరాలకు జిల్లా ఎస్సీ కార్పోరేషన్ కార్యాలయంలో సంప్రదించగలరు.

కార్యనిర్వాహక సంచాలకులు,
జిల్లా షె.కు.సే.స.అ.సం.లి., హనుమకొండ.


దీని ప్రతి జిల్లా పౌర సమాచార అధికారి, హనుమకొండ గారికి పై ప్రెస్ నోట్ ను అన్నీ తెలుగు దిన పత్రికలలో ప్రచురించవలసినదిగా కోరాసైనాది.

2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎస్సీ కార్పొరేషన్ ప్రాజెక్ట్ కింద హనుమకొండ జిల్లాలో నివసిస్తున్న అర్హులైన ఎస్సీ నిరుద్యోగ యువతకు ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుకు సబ్సిడీ అందించనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కాస్ట్స్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎస్సీ కార్పొరేషన్ ఈడీ) అధికారులు ఆర్ బాలరాజు తెలిపారు. ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను పెంచేందుకు ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించనున్నారు. ఈ నేపథ్యంలో అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. పథకం కింద ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం (ఈవి 2-వీలర్) కోసం యూనిట్ ఖర్చు రూ.1,00,000గా, ఎలక్ట్రిక్ త్రిచక్ర వాహనం (ఈవి 3-వీలర్) కోసం రూ.3,00,000గా నిర్ణయించారు. అలాగే సోలార్ ఆధారిత యూనివర్సల్ పంప్ సెట్‌లకు రూ.3 లక్షల నుండి రూ.7 లక్షల వరకు యూనిట్ ఖర్చు ఉండనుంది. అభ్యర్థుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,50,000 లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ.2,00,000 లోపు ఉండాలి. దరఖాస్తు చేసుకునే వారి వయస్సు 21 నుండి 50 సంవత్సరాల మధ్య ఉండాలి. వాహనాల కొనుగోలుకు సంబంధించి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం తప్పనిసరి. దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా ఓబిఎంఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని అధికారులు తెలిపారు. అభ్యర్థులు ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు, ఫిట్ మెమో తదితర పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 24వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించాలని అధికారులు తెలిపారు. మరిన్ని వివరాల కోసం జిల్లా ఎస్సి కార్పొరేషన్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# క్రీడా పాఠశాలలకు మండల స్థాయి ఎంపిక ప్రక్రియ పూర్తి

**మండల విద్యాశాఖ అధికారి ఏ బిక్షపతి**

**జై భీమ్ న్యూస్/పర్వతగిరి**



తెలంగాణ రాష్ట్రంలో క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కొరకు మండల స్థాయి ఎంపిక ప్రక్రియ పూర్తయిందని పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ బిక్షపతి తెలిపారు. ఈరోజు ఆర్డిఎఫ్ కల్లెడ పాఠశాలలో చేపట్టిన ఎంపిక ప్రక్రియకు పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఎం.బిక్షపతి మరియు పర్వతగిరి ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కే. నవీన్ కుమార్ లు ముఖ్య అతిథిలు గా పాల్గొని కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ ఎంపికలో 11 మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారని జిల్లా స్థాయిలో ఈనెల 28 నుండి ఏప్రిల్ 1 మధ్యన నిర్వహించబోయే పరీక్షల్లో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించి ఎంపికలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల ఫిజికల్ డైరెక్టర్లు పి అనిల్, ఎం. వెంకటేశ్వర్లు, ఎం డి పాషా, విజయలక్ష్మి, సురేష్, రాజు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల పెంపకందారుల సమస్యలపై ఎమ్మెల్యేలకు వినతి

**గొర్రెల పెంపకందార్ల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించాలి**
**కర్ణాటక తరహాలో గొర్ల కాపరులకు రక్షణ చట్టం అమలు చేయాలి**
**జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పుల రమేష్**

**హన్మకొండ, 16 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో గొర్రెలు, మేకల పెంపకందారుల సంక్షేమం కోసం రాబోయే రాష్ట్ర బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించాలని, కర్ణాటక రాష్ట్రం తరహాలో గొర్ల కాపరులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని కోరుతూ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం (జిఎంపిఎస్) నాయకులు సోమవారం హనుమకొండలో ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు సమర్పించారు. హనుమకొండ బాలసముద్రంలోని పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిసిన సంఘం ప్రతినిధులు తమ సమస్యలను వివరించారు. అలాగే భవానీనగర్‌లోని నివాసంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో వేలాది కుటుంబాలు గొర్రెలు, మేకల పెంపకాన్ని ఆధారంగా చేసుకుని జీవనం సాగిస్తున్నప్పటికీ వారికి తగిన రక్షణ, ప్రోత్సాహం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పుల రమేష్ మాట్లాడుతూ గొల్ల--కురుమ సమాజానికి ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన నగదు బదిలీ హామీని ఆలస్యం చేయకుండా అమలు చేయాలని కోరారు. రెండో విడత గొర్రెల పంపిణీని దళారుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా నిర్వహించి ప్రతి గొర్ల కాపరి ఖాతాలో రూ.2 లక్షలు నేరుగా జమ చేయాలని అన్నారు. అదేవిధంగా గొర్రెలు, మేకలకు వచ్చే వివిధ రకాల వ్యాధులను నివారించేందుకు పశు వైద్యశాలల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నాణ్యమైన నట్టల మందును ఉచితంగా ఇవ్వాలని, ప్రతి గ్రామంలో సామూహిక గొర్రెల షెడ్లు నిర్మించాలని కోరారు. వేసవి కాలంలో జీవాలకు తాగునీటి కొరత లేకుండా నీటి తొట్లు ఏర్పాటు చేయాలని, సబ్సిడీపై దాణా, గడ్డి గింజలు సరఫరా చేయాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా గ్రామీణ గొల్ల కాపర్ల సహకార సంఘాల ఎన్నికలను సహకార చట్టం పరిధిలో కాకుండా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు దాటిన గొర్రెల కాపరులకు నెలకు రూ.5 వేల పింఛన్ మంజూరు చేయాలని, ప్రమాదాల్లో చనిపోయిన గొర్రెలకు రూ.10 లక్షల వరకు పరిహారం ఇవ్వాలని కోరారు. అలాగే 516, 1016 జీఓలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, జిల్లాలో ఖాళీగా ఉన్న పశు వైద్యశాల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వినతిపత్రం స్వీకరించిన ఎమ్మెల్యేలు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ కార్యక్రమంలో పెద్దఎత్తున అవినీతి జరిగిందనే ఆరోపణలపై విచారణ కొనసాగుతోందని తెలిపారు. గొర్రెల కాపర్లు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య, నాయకులు దాసరి నాగరాజు, వంశీకృష్ణ, గండ్రకోటి కుమార్, ఎం.కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణిలో 136 వినతులు

**త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**







**వరంగల్, 16 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ప్రజావాణికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన వినతిపత్రాలను పరిశీలించిన కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో దరఖాస్తుదారుల సమక్షంలోనే చర్చించి సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజావాణిలో అందిన వినతులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 136 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 60, జీడబ్ల్యూఎంసీకి సంబంధించినవి 15, ఇతర శాఖలకు సంబంధించినవి 61 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చిన నేపథ్యంలో వాటిని సంబంధిత తహసీల్దార్లకు ఎండార్స్ చేసి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ శాఖలో పెండింగ్ దరఖాస్తులు అధికంగా ఉన్న నేపథ్యంలో సంబంధిత మండలాల తహసీల్దార్లు కార్యక్రమానికి హాజరుకావడంతో కొంత మేరకు సమస్యల పరిష్కారానికి అవకాశం కలిగిందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా వృద్ధుల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, సఖి సెంటర్ కోఆర్డినేటర్ శ్రీలతకు పంపించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, డీఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు సుమ, ఉమారాణి, హౌసింగ్ పీడీ శ్రీవాణి, డీడబ్ల్యూవో రాజమణి, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావుతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# వరంగల్‌లోని నిరుద్యోగ సమస్యల పట్ల పార్లమెంట్‌లో ప్రస్తావించిన ఎంపీ డా.కడియం కావ్య

**పరిశ్రమలు లేక యువత వలసలు**
**సీజనల్ కూలీల ఉపాధి, రక్షణపై కేంద్రాన్ని ప్రశ్నించిన వరంగల్ ఎంపీ**

**న్యూఢిల్లీ / జై భీమ్ న్యూస్ :**



వరంగల్ జిల్లాలో యువతలో పెరుగుతున్న నిరుద్యోగం, ఉపాధి కోసం హైదరాబాద్ సహా ఇతర మహానగరాలకు వలసలు పెరుగుతున్న అంశాన్ని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పార్లమెంట్‌లో ప్రస్తావించారు. పరిశ్రమల అభివృద్ధి లోపం, స్థానికంగా తగిన ఉద్యోగ అవకాశాలు లేకపోవడం వల్ల యువత, కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా 15--29 ఏళ్ల మధ్య యువతలో నిరుద్యోగం ఎంత మేర ఉందో, ఈ వలసలను తగ్గించేందుకు కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకుంటోందో వివరాలు ఇవ్వాలని ఎంపీ డా.కడియం కావ్య కేంద్రాన్ని కోరారు. అలాగే వ్యవసాయ పనులు లేని ఆఫ్ సీజన్ సమయంలో సీజనల్ వ్యవసాయ కూలీలకు ఆదాయం, భద్రత కల్పించేందుకు ప్రత్యేక పథకాలు ఉన్నాయా అని కూడా ప్రశ్నించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే సమాధానం ఇస్తూ, పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే తాజా గణాంకాల ప్రకారం తెలంగాణలో యువత నిరుద్యోగం 2017--18లో 23.3 శాతం ఉండగా 2023--24 నాటికి 16.6 శాతానికి తగ్గిందని తెలిపారు. ఇదే సమయంలో వర్కర్ పాప్యులేషన్ రేషియో 32 శాతం నుంచి 40.7 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కూడా నిరుద్యోగం 17.8 శాతం నుంచి 10.2 శాతానికి తగ్గిందని, ఉపాధిలో ఉన్న వారి శాతం 31.4 నుంచి 41.7కు పెరిగిందని మంత్రి వివరించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ ఇండియా మిషన్, ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన , నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ , దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన , నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్, ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. అయితే సాధారణ పథకాలతో మాత్రమే వరంగల్ ప్రాంతంలోని ప్రత్యేక సమస్యలు పరిష్కారం కావడం లేదని ఎంపీ డా. కడియం కావ్య అభిప్రాయపడ్డారు. పరిశ్రమల కొరత, వ్యవసాయ ఆధారిత ఉపాధి సీజనల్‌గా ఉండటం వల్ల యువత వలసలు ఆగడం లేదని పేర్కొన్నారు. వరంగల్ ప్రాంతానికి ప్రత్యేక పరిశ్రమలు, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచే విధంగా కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# చలివేంద్రం ప్రారంభించిన మంగపేట మండల కాంగ్రెస్ నాయకులు

**మంగపేట మార్చి 16: జై భీమ్ న్యూస్**




ములుగు జిల్లా మంగపేట మండలం వైయస్ఆర్ సెంటర్లో 99 రోజుల ప్రజా ప్రణాళికలో భాగంగా ఈ రోజు మంగపేట కార్యదర్శి బోట సురేష్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వేసవి కాలం వచ్చింది ఎండలు విపరీతంగా కొడుతున్నవి అని ప్రజల దాహం తీర్చడానికి ప్రజలు త్రాగు నీటికొరత ఉండకూడదు ఇబ్బందులు పడకుండ ఉండాలని. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ రోజు చలి వేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో మంగపేట ఎక్స్ ఎంపీటీసీ మండవ రామకృష్ణ, మంగపేట మైనారిటీ సెల్ అధ్యక్షులు టీవీ హీదాయతుల్లా, ఎస్టీ సెల్ అధ్యక్షులు చాదా మల్లయ్య, మంగపేట గ్రామ కమిటీ అధ్యక్షులు అధ్యక్షులు సయ్యద్ హుసేన్, జిల్లా నాయకులు మహబూబ్ ఖాన్, సీనియర్ నాయకులు యల్ రవి, పూనెం రాములు పోదేం నగేష్ కమలాపురం ఎస్సి సెల్ ప్రధానకార్యదర్శి గాజర్ల రాజు దాగం శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

# కాకతీయ డిగ్రీ కళాశాలలో క్షయ వ్యాధి అవగాహన సదస్సు





**హన్మకొండ, 16 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడం సాధ్యమేనని జిల్లా క్షయ నియంత్రణ అధికారి డా. హిమబిందు తెలిపారు. క్షయ వ్యాధి లేని సమాజాన్ని నిర్మించడమే మన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. మార్చి 24న నిర్వహించనున్న ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య సూచనల మేరకు సోమవారం హనుమకొండలోని ప్రభుత్వ కాకతీయ డిగ్రీ కళాశాలలో క్షయ వ్యాధి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా క్షయ నియంత్రణ అధికారి డా. హిమబిందు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డా. హిమబిందు మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు కొనసాగడం, రాత్రి వేళల్లో జ్వరం రావడం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, తేమడలో రక్తం కనిపించడం వంటి లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే సమీప ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తేమడ పరీక్ష ద్వారా క్షయ వ్యాధిని నిర్ధారించవచ్చని తెలిపారు. వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా పూర్తి కాలపరిమితి వరకు వాడాలని, మధ్యలో మందులు ఆపివేస్తే వ్యాధి మరింత తీవ్రంగా మారి ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. వ్యక్తిగత శుభ్రత పాటించడం, దగ్గు వచ్చినప్పుడు చేతి రుమాలు ఉపయోగించడం, మాస్క్ ధరించడం వంటి జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధి ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందకుండా నివారించవచ్చని వివరించారు. అదేవిధంగా క్షయ రోగులకు ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తోందని, అలాగే రోగుల పోషకాహారం కోసం ప్రతి నెల రూ.1000 చొప్పున ఆరు నెలల పాటు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్, టీచింగ్ స్టాఫ్ డా. రోహిణి పద్మ, జిల్లా క్షయ వ్యాధి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు వి. సుష్మా, పి. కిరణ్ కుమార్, డి. నగేష్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్లు టీ. విజయ్, సతీష్, హెల్త్ విజిటర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన టీమిండియా క్రికెటర్ తిలక్ వర్మ

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

టీ20 ప్రపంచకప్-2026 గెలిచిన భారత జట్టులో సభ్యుడైన హైదరాబాద్ యువ క్రికెటర్ తిలక్ వర్మను తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం ఘనంగా సన్మానించారు. ప్రపంచకప్ టోర్నీ ముగిశాక హైదరాబాద్ నగరానికి తిరిగి వచ్చిన తిలక్ వర్మ, ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆయనను శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు మహ్మద్ అజారుద్దీన్, వాకిటి శ్రీహరి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఎటీజీ) చైర్మన్ శివసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ కిట్ల పంపిణీ చేసిన అంబేద్కర్ రాజు

**యాదవ్ నగర్ / జై భీమ్ న్యూస్ :**



హన్మకొండ 4వ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ, గొల్లపల్లి పెట్రోల్ పంప్ సమీపంలోని మస్జీద్-ఎ-మొహమ్మద్ తాజుద్దీన్ మసీదు ప్రాంగణంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రంజాన్ కిట్ల (రంజాన్ తోఫా) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హన్మకొండ అంబేద్కర్ రాజు హాజరై ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ నెలలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. సమాజంలో సౌహార్దం, ఐక్యత పెంపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ గౌస్, వైస్ ప్రెసిడెంట్ ఎండి అస్లాం, డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, హనుమకొండ అశోక్, విక్కీ, పల్లె జైపాల్, రాపాక వాసు, తీగల సుధన్, హన్మకొండ డ్యానీ, చింత చింటూ, ఇనుముల రాజు, ఎర్ర కుమార్, తదితర పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మత పెద్దలు మరియు ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# అడవికి నిప్పు పెడుతే చట్టపరమైన చెర్యలు తప్పవు

**మంగపేట మండల అడవి శాఖ రేంజ్ ఆఫీసర్ అశోక్**

**మంగపేట మార్చి 16: జై భీమ్ న్యూస్**



ములుగు జిల్లా మంగపేట మండలం అడవి శాఖ రేంజ్ ఆఫీసర్ అశోక్ విలేకర్లతో మాట్లాడుతు అడవిలో నిప్పు పెట్టకండి, మనము మన కుటుంబాలను ఎలా నిప్పు ప్రమాదం నుండి కాపాడుకుంట్టమో అలానే అడవులలో జీవిస్తున్న జంతువులకు పక్షి జీవులకు అడవులల్లో జీవిస్తున్నటువంటి ప్రతి ప్రానికి హక్కు ఉంది నిప్పు పెట్టడం వలన మనం హాని చేసిన వారము అవుతాము నిప్పుమంట్టలు పెట్టడం వలన అడవిలో జీవిస్తున్న ప్రతి ప్రాణి చనిపోతాయి. చనిపోకుండా కాపాడవలసిన బాధ్యత మనకు ఉంది ప్రతి జీవికి ఈ భూ మీద కుటుంబాలు ఉన్నాయి, మనిషికి ఎంత హక్కు ఉందో ప్రతి జీవికి అంతే హక్కుంది, దయచేసి ప్రజలు గమంచి అడవికి నిప్పు పెట్టకండి అడవికి నిప్పు మానవ మనుగడకు ముప్పు అడవికి నిప్పు పెడుతే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంట్టాం అని ఈ రోజు పారెస్ట్ అధికారులు తెలిపారు

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# రంజాన్ పండుగకు తోఫా కిట్లను పంపిణీ చేసిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మంత్రివర్యులు దనసరి సీతక్క**

**మంగపేట మార్చి 16: జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలంలో సోమవారం రోజున రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి డ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు, ఈ నెల 21వ తేదీన మైనారిటీ సోదరి సోదరిమనుల అతిపెద్ద పండగ రంజాన్ పండగ సందర్బంగా రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రంజాన్ పండుగ సందర్బంగా ముస్లింలకు ఇస్తున్న తోఫా కిట్లను సుమారుగా 130 మందికీ కిట్లను మండల కేంద్రంలోని మసీద్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యతిధిగా డిప్యూటీ తాసిల్దార్ మల్లేశ్వరరావు హాజరై =× శ్రీనివాస్, పంపిణి చేసినారు ఇట్టి కార్యక్రమం లో మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయతుల్లా, గ్రామ కమిటి అధ్యక్షులు మహమ్మద్ సయ్యద్ హుస్సేన్, పిలుపుమేరకు తోట రమేష్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి అయోరి యణయ్య, సీనియర్ నాయకులు సిద్దంశెట్టి వైకుంఠం, పూజారి సురేందర్ బాబు, బీసీ సెల్ మండల అధ్యక్షులు మూతినేని ఆదినారాయణ, వఇ ఎంపీటీసీ మండవ రామకృష్ణ, ఎంపెల్లి సమ్మయ్య, మహిళా నాయకురాలు కొమురగిరి సామ్రాజ్యం, సీనియర్ నాయకులు మహబూబ్ ఖాన్,



# ఉద్యోగులకు వెంటనే పిఆర్సి అమలు చేయాలి

**టి యస్ టి డబ్ల్యూ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి జబ్బ రవి**



**మంగపేట మార్చి 16: జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలంలో ఎంతో ఇష్టపడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు నాటినుండి నేటికీ ఎంతో మనోవేదనతో ఉన్నారని టీఎస్ టి డబ్ల్యూ టి యు. ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జబ్బ రవి మాట్లాడుతు. తెలంగాణ ఉద్యమ సమయంలో అప్పటి ప్రభుత్వము ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు సకలజనుల సమ్మెలో పాల్గొనకుండా ఉండాలని ఒకవేళ సమ్మెలో పాల్గొంటే ఏస్మా చట్టం ప్రయోగిస్తానని బెదిరింపులకు గురిచేసిన లెక్కచేయకుండా సబండ ఉద్యోగ వర్గాలు సకలజనుల సమ్మెలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బలంగా తెలియజేసి, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించినారని తెలియజేసినారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత కొద్ది రోజులలోనే ఉద్యోగులపై వివక్ష మొదలైందన్నారు. ఉద్యోగులకు రావాల్సిన జీత భత్యాలు ఈ కుబేర్ పేరుతో సమయానికి ఇవ్వకపోగా, రావాల్సిన బకాయిలను వాయిదాల పద్ధతిలో చెల్లించే సంస్కృతి మొదలైందన్నారు. ఉద్యోగులు దాచుకున్న జిపిఎఫ్, టీజీఎల్ఐ లోని డబ్బులను లోన్, పార్ట్ ఫైనల్ రూపంలో తీసుకోవడానికి సంవత్సరాలతరబడి వేచి చూడాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఇక డి .ఏ ల పరిస్థితి సరేసరి ఇప్పటికీ 5 డి .ఏ లు ప్రభుత్వం ఉద్యోగులకు బకాయి పడిందంటే ప్రభుత్వం ఉద్యోగులపై ఎంత చిన్నచూపుతో ఉందో సమాజం అర్థం చేసుకోవాలని కోరుతున్నారు. ఈ పి ఆర్ సి నీ గత ప్రభుత్వం జూలై 2023 నెలలో ఇవ్వవలసి ఉండగా 5% యల్.ఆర్ ప్రకటించి చేతులు దులుపుకుందన్నారు. నేటికీ 32 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు పి. ఆర్. సి. ఊసేలేదన్నారు. 60 నెలలకు ఒక్కసారి ఇవ్వాల్సిన పిఆర్సి లో ఇప్పటికే సగం కంటే ఎక్కువ నెలలు గడిచిపోయాయన్నారు. అందువల్ల ఉద్యోగ ఉపాధ్యాయులు ఎంతగానో ఆర్థికంగా నష్టపోయారన్నారు. సబ్బండ వర్గాల మెప్పును పొందుతున్న ప్రజా ప్రభుత్వము అట్లనే ఉద్యోగులకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన పిఆర్సిని వెంటనే 42 శాతంతో ఉగాది కానుకగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

# రామాయపట్నం నుంచి కడపకు రైల్వే లైన్..

**కేంద్రం ఓకే చెప్పిందన్న సీఎం చంద్రబాబు**



**విజయవాడ, జై భీమ్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్‌ను ఒక కీలకమైన ఈస్ట్-వెస్ట్ కార్గో కారిడార్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పనుల పురోగతిపై సచివాలయంలో సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులలో కార్గో కార్యకలాపాలను వీలైనంత త్వరగా ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఈ మూడు పోర్టుల ద్వారా పొరుగు రాష్ట్రాలైన ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటకల నుంచి సరుకు రవాణా జరిగేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులను 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని అధికారులు సీఎంకు వివరించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్) రిఫైనరీ ఏర్పాటు తర్వాత రామాయపట్నం పోర్టు ఒక ప్రధాన కంటైనర్, బల్క్ కార్గో కేంద్రంగా మారుతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. రామాయపట్నం నుంచి కడప స్టీల్ ప్లాంట్ వరకు ప్రత్యేక రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేసేందుకు రైల్వే శాఖ ఆమోదం తెలిపిందని ఆయన వెల్లడించారు. పోర్టులకు సమీపంలో పోర్టు టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేయడం ద్వారా వాణిజ్య కార్యకలాపాలు పెరుగుతాయని, పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి కూడా అపార అవకాశాలు ఉన్నాయని సీఎం దిశానిర్దేశం చేశారు. రెండో దశలో చేపడుతున్న బుడిగట్లపాలెం, పూడిమడక, కొత్తపట్నం ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ పనులను కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు లేదా ఫిషింగ్ హార్బర్ ఉండేలా చూడటమే లక్ష్యమని, తద్వారా ఏపీ ఈస్ట్ కోస్ట్ లాజిస్టిక్స్ హబ్‌గా మారుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణంతో అక్కడి ఓడరేవులు ఇబ్బందుల్లో ఉన్నాయని, ఈ తరుణంలో భారత్‌లోని తూర్పు తీర పోర్టులే సురక్షితమన్న భావన బలపడుతోందని సీఎం అన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని, ఏపీ పోర్టులను కార్గో రవాణాలో గేమ్ ఛేంజర్‌గా మార్చాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఏపీ మారిటైమ్ బోర్డు సీఈఓ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయ నిధి ద్వారా రూ.4.50 లక్షల ఆర్థిక సహాయం అందజేత



**హన్మకొండ, 16 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలానికి చెందిన పెద్దమ్మ నాగరాజు తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతూ, పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు ఆయన కాలు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుండటంతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.4,50,000 ఆర్థిక సహాయం మంజూరైంది. ముఖ్యమంత్రి జారీ చేసిన చెక్కును తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి సోమవారం రోజున బాధితుడు పెద్దమ్మ నాగరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ఎల్లప్పుడూ సహాయానికి సిద్ధంగా ఉంటుందని తెలిపారు. అవసరమైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

# జనాభా గణన-2027 నిర్వహణపై అధికారులకు శిక్షణ

**ములుగు, మార్చి 16 (జై భీమ్ న్యూస్)**

దేశాభివృద్ధి, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలుకు జనాభా గణన--2027 కీలకమని అధికారులు తెలిపారు. జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు రెండో రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశాల మేరకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్స్ కార్యాలయానికి చెందిన గణాంక అధికారులు హోబాలాల్, సరళ శిక్షణ అందించారు. జిల్లాలో జనాభా గణన--2027 నిర్వహణకు సంబంధించి జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు గణన ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈసారి దేశంలో తొలిసారిగా జనాభా గణనను డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌ల ద్వారా గణన ప్రక్రియ చేపట్టనున్నట్లు వివరించారు. అదేవిధంగా ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలు, పట్టణాల్లోని వార్డులను గణన బ్లాకులుగా విభజించే విధానం, గణన నిర్వహణకు సంబంధించిన విధానాలపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనాభా లెక్కల అధికారి, సి పి ఓ ప్రకాష్, గణాంక అధికారి లాల్, అన్ని మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, కంప్యూటర్ ఆపరేటర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఆ అధికారికి మహిళలే టార్గెట్

**వరంగల్ అండర్ రైల్వేగేట్ లో పౌర సరఫరాల శాఖ అధికారి హల్చల్**

**వర్ధన్నపేట నుంచి వచ్చిన డీటీ తనిఖీలపై ప్రశ్నలు**

**గత ఆరు నెలలు గా విడోస్ (విదవరాలు) నడుపుతున్న రేషన్ షాప్ లపై దాడులు**

**చీకటి పడ్డ తరవాత నే రేషన్ షాప్ ల తనిఖీలు చేస్తున్న వైనం**

**వత్తాసు పలుకుతున్న పై అధికారులు**

**ఒక రేషన్ డీలర్ల సంఘ అధ్యక్షుడు పాత్ర ఉన్నదని ఆరోపణలు**

**మహిళలు (వీడో) అని చూడకుండా అసభ్యకరంగా మాట్లాడుతున్నాడని ఆరోపిస్తున్న మహిళ డీలర్లు**

**జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని మహిళా డీలర్ల నిర్ణయం**



**ఖిలా వరంగల్ / జై భీమ్ న్యూస్ :**

వరంగల్ అండర్ రైల్వే గేట్ పరిసర ప్రాంతాల్లో పౌర సరఫరాల శాఖకు చెందిన రేషన్ షాపుల్లో వర్ధన్నపేటకు చెందిన డీటీ తనిఖీలు నిర్వహించడం వివాదాస్పదంగా మారింది. వరంగల్‌లో ఇప్పటికే డీటీ ఉన్నప్పటికీ, వర్ధన్నపేట నుంచి డీటీ వచ్చి ఇక్కడ తనిఖీలు చేయడం ఎందుకని రేషన్ షాప్ డీలర్లు ప్రశ్నిస్తున్నారు. గత ఆరు నెలలుగా ముఖ్యంగా విధవరాలు నిర్వహిస్తున్న రేషన్ దుకాణాలపై వరుస తనిఖీలు నిర్వహిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని మహిళా డీలర్లు ఆరోపించారు. బియ్యం అధికంగా నిల్వ ఉంచారని బెదిరింపులకు దిగుతూ, తెల్ల కాగితాలపై డీలర్లు మరియు సాక్షుల సంతకాలు తీసుకుని అనంతరం తనకు అనుకూలంగా వివరాలు రాసుకుంటున్నాడని వారు తెలిపారు. అదేవిధంగా చీకటి పడిన తర్వాతే రేషన్ దుకాణాల వద్ద తనిఖీలు నిర్వహిస్తున్నారని, మహిళలతో అసభ్యకరంగా మాట్లాడుతున్నాడని కూడా మహిళా డీలర్లు వాపోతున్నారు. ఈ వ్యవహారంలో కొంతమంది పై అధికారులు కూడా వత్తాసు పలుకుతున్నారని, ఒక రేషన్ డీలర్ల సంఘ అధ్యక్షుడికి కూడా ఇందులో పాత్ర ఉందని వారు ఆరోపించారు. మహిళలపై జరుగుతున్న ఈ చర్యలను అడ్డుకోవాలని, సంబంధిత అధికారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ను మహిళా డీలర్లు కోరారు.

# పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలి: సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

గత 15 ఏళ్లుగా వైసీపీ ప్రజల పక్షాన నిలబడిందని, ఇప్పుడు 16వ ఏడాదిలోకి అడుగుపెట్టిన తరుణంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జగన్ హయాంలో జరిగిన సంక్షేమ పథకాలను ప్రజలకు మరోసారి గుర్తు చేయాలని, అదే సమయంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ పరిశీలకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని అన్నారు. ముఖ్యంగా టీడీపీ సాగిస్తున్న తప్పుడు ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టాలని సజ్జల చెప్పారు. బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణాన్ని పటిష్ఠం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఓటర్ల జాబితా సవరణ విషయంలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.



# నీటి కాలుష్య నివారణతోనే వాతావరణ రక్షణ

**సైన్స్ పరిజ్ఞానం జియాలజీ తోనే సాధ్యం**
**దేశ పరిశోధనలో మార్పులు సంభవించాలి**
**సైన్స్ పరిశోధనలకు చక్కని ఉదాహరణ జియాలజి**
**వాతావరణ రక్షణలో జియాలజీ ప్రామాణికం**
**ప్రావిణ్యతతో కూడిన పరిశోధనలను పర్యావేక్షించాలి**
**జియాలజీ పరిశోధనలు దేశాన్ని మేలుకొలుపుతున్నాయి**
**కాకతీయ విశ్వవిద్యాలయం జియాలజీ విభాగంలో రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభం**

**కాకతీయ యూనివర్సిటీ 16/ జై భీమ్ న్యూస్ :**

వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ జియాలజీ విభాగంలో “రీసెంట్ అడ్వాన్సెస్ అండ్ ఛాలెంజెస్ ఇన్ జియాలజీ” అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సు మార్చి 16తో పాటు 17, 2026 తేదీల్లో నిర్వహించబడుతోంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రముఖ శాస్త్రవేత్తలు, అధ్యాపకులు పరిశోధకులు ఈ సదస్సులో పాల్గొంటున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం హాజరై సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖనిజ అన్వేషణ, ఖనిజాల వెలికితీత భూగర్భ వనరుల సమర్థ వినియోగంలో జియాలజీ శాస్త్రం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. శాస్త్రీయ పరిశోధనలు, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి జియాలజీ రంగం విశేషంగా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సదస్సులో జియాలజీ రంగంలో ఎదురవుతున్న సవాళ్లు తాజా పరిశోధనలపై విస్తృతంగా చర్చలు జరగనున్నాయని తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి మనోహర్. ముఖ్య స్పీకర్‌గా జియాలజీ సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాద్‌కు చెందిన మాజీ డైరెక్టర్ డాక్టర్ వివి శేష సాయి డివై డిడి , జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా హైదరాబాద్ జియాలజీ రంగంలో తాజా అభివృద్ధులపై ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చారు. ఈ సదస్సులో రిటైర్డ్ జియాలజీ ఆచార్యులు ప్రొఫెసర్ వి మాధవన్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కు చెందిన ప్రొఫెసర్ ఎం పాండురంగారావు కర్ణాటక ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ ఎంఏ మహమ్మద్ అస్లాం వంటి ప్రముఖులు కూడా పాల్గొని తమ పరిశోధనా అనుభవాలను పంచుకున్నారు. సదస్సు డైరెక్టర్‌గా ఎస్ ఆర్ మల్లికార్జున రెడ్డి వ్యవహరించారు. కార్యక్రమంలో జియాలజీ విభాగానికి చెందిన అధ్యాపకులు, పరిశోధకులు, ఎంఎస్సీ జియాలజీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ రెండు రోజుల జాతీయ సదస్సులో జియాలజీ రంగంలోని తాజా పరిశోధనలు, ఖనిజ వనరుల అన్వేషణ, భూగర్భ శాస్త్రంలోని ఆధునిక సాంకేతికతలు భవిష్యత్ సవాళ్లపై పలు సాంకేతిక సెషన్లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శాస్త్రవేత్తలు, పరిశోధకుల మధ్య జ్ఞాన మార్పిడి జరగడంతో పాటు భవిష్యత్ పరిశోధనలకు ఈ సదస్సు దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

### మొదటిరోజు సదస్సులోని ప్రత్యేకతలు

కాకతీయ విశ్వవిద్యాలయం జియాలజీ విభాగంలో నిర్వహించబడుతున్న రెండు రోజుల జాతీయ సెమినార్లో భాగంగా మొదటి రోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం మాట్లాడుతూ కొత్త పద్ధతుల ద్వారా ఖనిజాలను అన్వేషిస్తూ దేశానికి తోడ్పాటును అందించాలని తెలిపారు.వర్షపు నీటిని ఒడిసిపట్టి చెక్ డ్యాముల ద్వారా ఇంకుడు గుంతల ద్వారా నీటిని నిలువ చేసుకోవడం వాటి ఉపయోగం వేసవికాలంలో ఎంతో తోడ్పాటును అందిస్తుందని పేర్కొన్నారు.వర్షపు నీటిని ఒడిసి పట్టి నిల్వ చేయడం కోసం జియాలజీ విభాగం పరిశోధన చెక్ డాంల రూపంలో ఇంకుడు గుంతల రూపంలో భారతదేశానికి నూతనమైన సాంకేతాన్ని ఇవ్వగలిగిందని దాని ఘనతను కాకతీయ విశ్వవిద్యాలయం పొందుకోవడం ప్రత్యేకమని తెలిపారు.కేవలం కాకతీయ విశ్వవిద్యాలయంలోని 13 ఇంకుడు గుంతలు 70 వరకు చెక్ డ్యాములు ఏర్పాటు చేయడం వల్ల 35 నుండి 40 వరకు బోర్వెల్లలో నీటి సరఫరా ఊహించిన దానికన్నా అదనంగా లభిస్తుందని మొత్తం మీదగా కాకతీయ విశ్వవిద్యాలయం జియాలజీ విభాగం నూతనమైన పరిశోధనలు అందిస్తుందని గర్వపడ్డారు. డాక్టర్ శేషు సాయి ప్రధాన వ్యక్త డిప్యూటీ డైరెక్టర్ జనరల్ జియాలజీ సర్వే ఆఫ్ ఇండియా హైదరాబాద్ హెడ్ మాట్లాడుతూ దేశంలో ఇంధనం శక్తి తగ్గిపోయి వాతావరణ కాలుష్యం వలన భూకంపాలు సంభవిస్తున్నాయని తెలిపారు.ఆర్ఈ ఖనిజాలు 90 శాతం వేరే దేశాల్లో కెళ్ళి అన్వేషించాల్సి వస్తుందని దానివల్ల మునిసరుకులైన ఎలక్ట్రానిక్స్ ఎలక్ట్రికల్ పరికరాల ఉత్పత్తి భారతదేశంలో పూర్తిగా తగ్గిపోతుందని గుర్తు చేశారు.ప్రపంచ దేశాల్లో ఆర్ఈ ఖనిజాలు 90 శాతం చైనాలో ఉత్పత్తి జరుగుతుండడం వల్ల భారతదేశంతోపాటు అన్ని దేశాలు చైనాపై ఆధారపడి కనిజాల అన్వేషణ పరిశోధనకు సహకారం తీసుకుంటున్నట్లుగా స్పష్టంగా అర్థం అవుతుంది అన్నారు.30 సంవత్సరాల క్రితం ఘణుల తవ్వకాల్లో వందలో రెండు శాతం కాపర్ లభించిన అది లాభ సాయకంగా ఉండేది కాదని అప్పటి కాపర్ విలువ తక్కువగా ఉండటంతో నిరుపయోగంగా భావిస్తూ గనులు మూసివేసేవారని తెలిపారు.ముడి సరుకులపై రేటు తగ్గిపోవడం వల్ల అప్పటి కాపర్ విలువకు పెద్దగా ప్రాధాన్యత ఇచ్చేవాళ్ళు కాదన్నారు. ప్రస్తుతం గనులతోవ్వకాల్లో 0.5 కాపర్ లభ్యం అవుతుందని దానివల్ల ఎలక్ట్రిక్ పరికరాల అభివృద్ధికి ఎంతో దోహదపడగలరని తెలిపారు.ప్రస్తుతం భారతదేశంలో కాపర్ విలువ పెరిగిపోవడంతో పరిశోధన పరంగా అన్ని రకాలుగా కాపర్ ఉత్పత్తి కావలసి ఉంటుండగా గనులతోవ్వకాల్లో భాగంగా వందలో 0.5శాతం కాపర్ ఉత్పత్తి దేశానికి ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు.ఆర్ఈ ఖనిజాల వల్ల ఎలక్ట్రానిక్ పరికరాల అభివృద్ధి జరగవలసి ఉంటుండగా కాపర్ ఉత్పత్తి వల్ల ఎలక్ట్రికల్ పరికరాల అభివృద్ధి ఘనంగా పెంచుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.మొత్తం మీదుగా రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉపయోగం, మరోవైపు కాపర్ ఉపయోగం ఎలక్ట్రానిక్ అండ్ ఎలక్ట్రికల్ పరికరాలను పరిశోధన పరంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు.వీటి ఉత్పత్తి వల్ల భారతదేశం ఖనిజ సంపద కోసం ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం ఉండదని గుర్తు చేశారు. కేయూ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టీ.



మనోహర్ మాట్లాడుతూ స్వచ్ఛమైన నీరు కాలుష్యం లేనటువంటి భూగర్భ జలం వ్యవసాయ కాలుష్యం వలన మురికి నీరు వలన కలుషితమైపోయి స్వచ్ఛమైన నీటిని అందించలేని స్థితిలో జియాలజీ పరిశోధన నీటి కాలుష్యాన్ని తొలగించి భావితరాలకు స్వచ్ఛమైన నీరును అందించుటలో ఎంతో ఉపయోగపడుతుందని అలాంటి పరిశోధనలు కొనసాగించడం కోసం అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.కేయూ జియాలజీ విభాగం ఆచార్యులు కోవిడ్ మహమ్మారి సమయంలో కూడా క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని అభినందించారు.జియాలజీ విభాగం కొనసాగిస్తున్న స్వచ్ఛమైన పరిశోధన వల్ల భూగర్భ జలాల కలుషిత నివారణకు మార్గాలు కనుగొనబడుతూ స్వచ్ఛమైన నీటిని ప్రస్తుత సమాజంతో పాటు భావితరాలకు అందించే బాధ్యతను తీసుకొనగలుగుతున్నందుకు ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు.

జాతీయ సదస్సు కార్యక్రమం అధ్యక్షులు జియాలజీ విభాగ ఆచార్యులు మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయం జియాలజీ విభాగానికి ఎంతో ప్రత్యేకత ఉందని ప్రపంచవ్యాప్తంగా దేశవ్యాప్తంగా వివిధ సంస్థలతో ఎంఓయూలు చేసుకొని విద్యార్థులకు గత సంవత్సరం 7000 రూపాయల చొప్పున ఇంటెన్షిప్ తో పాటు మూడు నెలలు విభాగంలోని జిఐఎస్(జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం)ఇంటెన్షిప్ ప్రోగ్రాంకు అవకాశం కల్పించి విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించబడే విధంగా తోడ్పాటున అందిస్తుండడం జరుగుతుందని తెలిపారు.కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు వివిధ దేశాల్లో ఎన్నో ఖనిజ సంపదల అన్వేషణపై మైనింగ్ బిఐఎస్ కంపెనీలలో ఉద్యోగాలు సంపాదిస్తున్నారని అదంతా కాకతీయ విశ్వవిద్యాలయ జియాలజీ విభాగం ఘనతేనంటూ తెలిపారు.జియాలజీ విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిఐఎస్ ల్యాబ్ తెలంగాణలో కొనసాగిస్తున్న పరిశోధనలో తిరుగులేని సత్ఫలితాలను సాధించగలదని ప్రగాఢమైన విశ్వాసాన్ని తెలియపరిచారు. ప్రొఫెసర్ మహమ్మద్ ఇస్లాం సెంట్రల్ యూనివర్సిటీ కర్ణాటక గుల్బర్గ్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అను అంశంపై ప్రసంగించారు.దేశవ్యాప్తంగా ఏఐ వినియోగంలో ప్రతిష్టాత్మకమైన మార్పులు సంభవిస్తున్నాయని వాటిని జాగ్రత్తగా పసిగడుతూ నైతికతతో కూడిన పరిశోధనను దేశానికి అంకితం చేయాలని తెలిపారు. నేడు జియాలజీ జాతీయ సదస్సు రెండవ రోజులో భాగంగా ఎన్ఐటి విశ్రాంత ఆచార్యులు ఎం. పాండురంగారావు కాకతీయుల కట్టడాలు అనే అంశంపై ఇంజనీరింగ్ జియాలజీ పాత్రల కలయిక ఉపయోగంపై అనర్గళంగా ప్రసంగిస్తున్నారని తెలియజేయడం జరిగింది.

# భారత్‌కు భారీ ఊరట..

## క్షేమంగా ముంద్రా పోర్టుకు చేరుకున్న ఎల్పీజీ ట్యాంకర్ ‘శివాలిక్’



**ఢిల్లీ, జై భీమ్ న్యూస్**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, భారత్‌కు ఇంధన సరఫరా విషయంలో భారీ ఊరట లభించింది. ఖతార్ నుంచి ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఎల్పీజీ)తో బయలుదేరిన ‘శివాలిక్’ అనే భారత నౌక, అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిని దాటి సోమవారం సాయంత్రం 5 గంటలకు గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు సురక్షితంగా చేరుకుంది. ఈ నౌకలో సుమారు 45,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ ఉంది. ప్రభుత్వ రంగ సంస్థ అయిన షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెందిన ‘శివాలిక్’, ‘నందా దేవి’ అనే రెండు నౌకలు కలిపి మొత్తం 92,700 మెట్రిక్ టన్నుల ఎల్పీజీని భారత్‌కు తీసుకువస్తున్నాయి. శివాలిక్ ఇప్పటికే తీరానికి చేరుకోగా, ‘నందా దేవి’ అనే మరో ట్యాంకర్ రేపు ఉదయం గుజరాత్‌లోని కాండ్లా పోర్టుకు రానుంది. ఈ విషయాన్ని కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్ మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ కుమార్ సిన్హా ధృవీకరించారు. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో పనిచేస్తున్న భారత నావికులందరూ సురక్షితంగా ఉన్నారని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని సిన్హా స్పష్టం చేశారు. ప్రస్తుతం హోర్ముజ్ జలసంధికి పశ్చిమాన 22 భారత నౌకలు ఉన్నాయని, వాటిలో 611 మంది సిబ్బంది ఉన్నారని తెలిపారు. వీటితో పాటు, యూఏఈ నుంచి సుమారు 81,000 టన్నుల ముడిచమురుతో వస్తున్న ‘జగ్ లాడ్కీ’ నౌక కూడా ముంద్రా పోర్టుకు వస్తోందని, ఆ నౌకలోని సిబ్బంది కూడా క్షేమంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. ప్రపంచంలోని చమురు, గ్యాస్ ఎగుమతుల్లో దాదాపు 20 శాతం హోర్ముజ్ జలసంధి గుండానే జరుగుతాయి. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతల నేపథ్యంలో, అధికారులు నౌకల కదలికలను నిశితంగా గమనిస్తూ, షిప్పింగ్ లైన్లకు అవసరమైన మద్దతును అందిస్తున్నారు.

# పొట్టి శ్రీరాములు ట్రస్ట్ సభ్యులకు నారా లోకేశ్ ఆత్మీయ విందు...



**విజయవాడ, జై భీమ్ న్యూస్**

రాష్ట్రంలోని ఆర్యవైశ్యులకు ప్రభుత్వం అన్ని విధాలా మద్దతుగా నిలుస్తుందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. అమరజీవి పొట్టి శ్రీరాములు కుటుంబ సభ్యులు, మెమోరియల్ ట్రస్ట్ సభ్యులకు ఇచ్చిన ఆత్మీయ విందులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమరావతిలోని శాఖమూరు పార్క్‌లో ‘స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్’ పేరుతో 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం, సోమవారం రాత్రి ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రి లోకేశ్ ఈ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, “అమరజీవి త్యాగశిల్పం చాలా బాగుంది, ఎంతో కళగా ఉంది. అందరం కలిసికట్టుగా పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చని నిరూపించారు” అని కొనియాడారు. కేవలం 194 రోజుల్లోనే జెట్ స్పీడ్‌తో విగ్రహ ఏర్పాటును పూర్తి చేసినందుకు పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సభ్యులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని విజయవంతం చేసిన వారి కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ డూండి రాకేష్‌ను శాలువా, ప్రత్యేక జ్ఞాపికతో లోకేశ్ ఘనంగా సత్కరించారు. తన యువగళం పాదయాత్ర సమయంలో పొట్టి శ్రీరాములు స్వగ్రామానికి వెళ్లి స్ఫూర్తి పొందానని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. అమరజీవి త్యాగనిరతిని, పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని నొక్కిచెప్పారు. ప్రజల్లో ఆయన చరిత్రపై చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ క్రమంలో, రాబోయే 12 నెలల్లోనే స్మృతివనం, ఫొటో గ్యాలరీ, మ్యూజియం, మినీ థియేటర్, ఆడిటోరియం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, పొట్టి శ్రీరాములు మనవరాలు రేవతి తంగుడు, అనురాధ దేవకి, ఇతర కుటుంబ సభ్యులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. మంత్రి లోకేశ్ అందరినీ పేరుపేరునా పలకరించి, వారితో కలిసి ఫొటోలు దిగారు. ఈ సమావేశం ఆద్యంతం ఆహ్లాదకర వాతావరణంలో సాగింది.

# రూల్స్ అందరికీ ఒకటే... విజయ్ ‘జన నాయగన్’ చిత్రంపై పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు

**విజయవాడ, జై భీమ్ న్యూస్**




కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ నటించిన ‘జన నాయగన్’ సినిమా సెన్సార్ వివాదంపై ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. సెన్సార్ బోర్డు ఒక స్వతంత్ర సంస్థ అని, దాని నిర్ణయాల్లో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఈ వివాదంలోకి అనవసరంగా ఎన్డీయే ప్రభుత్వాన్ని లాగడం సరికాదని హితవు పలికారు. ఈ విషయంపై పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. నిబంధనలు అందరికీ ఒకేలా ఉంటాయని గుర్తుచేశారు. ఈ సందర్భంగా తన సొంత సినిమా ‘ఓజీ’ అనుభవాన్ని ఉదాహరణగా చెప్పారు. “నేను ఎన్డీయేలో భాగస్వామిని కాబట్టి ‘ఓజీ’కి యూ/ఏ సర్టిఫికెట్ వస్తుందని మా దర్శకనిర్మాతలు భావించారు. కానీ సినిమాకు ‘ఏ’ సర్టిఫికెట్ వచ్చింది. దానిని నేను స్వాగతించాను. చిత్రంలో అంత హింస పెట్టుకుని యూ/ఏ ఎలా ఆశిస్తారని మా టీమ్‌నే ప్రశ్నించాను” అని పవన్ వివరించారు. ‘జన నాయగన్’ చిత్ర బృందం సెన్సార్ బోర్డు వద్ద సమస్యను సరిగ్గా పరిష్కరించుకోలేకపోయిందని ఆయన అభిప్రాయపడ్డారు. విజయ్ హీరోగా నటించిన ‘జన నాయగన్’ చిత్రం జనవరి 9న విడుదల కావాల్సి ఉండగా, సెన్సార్ సమస్యలతో చివరి నిమిషంలో వాయిదా పడింది. ఈ వివాదం మద్రాస్ హైకోర్టుకు చేరడంతో, సీబీఎఫ్‌సీ రివైజింగ్ కమిటీ మార్చి 17న (మంగళవారం) ఈ సినిమాను వీక్షించనుంది. కమిటీ నివేదిక తర్వాతే సినిమా విడుదలపై స్పష్టత రానుంది. ఈ నేపథ్యంలో సెన్సార్ వ్యవహారాల్లో రాజకీయాలు ఉండవని చెప్పేందుకు పవన్ తన సినిమానే ఉదాహరణగా చూపించడం సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# ఇరాన్ యుద్ధం ఎఫెక్ట్.. చాట్‌జీపీటీని అధిగమించిన ‘ఇండియన్ ఆయిల్ వన్’

ఢిల్లీ, జై భీమ్ న్యూస్

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు చెందిన ఎల్పీజీ సిలిండర్ల బుకింగ్ యాప్ ఇండియన్ ఆయిల్ వన్ గూగుల్ ప్లేస్టోర్, యాపిల్ స్టోర్‌లలో అగ్రస్థానంలో నిలిచి సరికొత్త రికార్డును సృష్టించింది. ఈ జాబితాలో కొంతకాలకంగా ఓపెన్‌ఏఐకి చెందిన చాట్‌బాట్ చాట్‌జీపీటీ అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో వంట గ్యాస్ ధరలు పెరుగుతాయని, దొరకకపోవచ్చనే ఆందోళనలు ప్రజల్లో నెలకొన్నాయి. గృహ వినియోగదారులకు ఎలాంటి వంట గ్యాస్ కొరత లేదని కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రకటిస్తోంది. అయినప్పటికీ పెద్ద ఎత్తున వంట గ్యాస్ బుక్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో డౌన్‌లోడ్‌లలో చాట్‌జీపీటీని ఇండియన్ ఆయిల్ వన్ వెనక్కి నెట్టిందని యాప్ ఎనలిటిక్స్ ప్లాట్‌ఫామ్ సెన్సార్ టవర్ వెల్లడించింది. సిలిండర్ల బుకింగ్, డెలివరీ ట్రాకింగ్, కొత్త కనెక్షన్ తదితర సేవల కోసం ఇండియన్ ఆయిల్ వన్ యాప్‌ను తీసుకువచ్చారు. దేశంలో ప్రస్తుతం ఎల్పీజీ కొరత ఆందోళనల నేపథ్యంలో ఇండియన్ ఆయిల్ వన్ యాప్‌ను పెద్ద ఎత్తున డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. గడిచిన నెల రోజుల్లో 40 లక్షల మంది ఈ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకున్నట్లు సెన్సార్ టవర్ తెలిపింది.





## ఆస్కార్ వేదికపై కోట శ్రీనివాసరావుకు నీరాజనం... తెలుగు నటుడికి అరుదైన గౌరవం

ప్రతిష్ఠాత్మక 98వ అకాడమీ (ఆస్కార్) అవార్డుల వేడుకలో తెలుగు సినీ పరిశ్రమ గర్వపడే క్షణం ఆవిష్కృతమైంది. గతేడాది దివంగతులైన సినీ ప్రముఖులకు నివాళు లర్పించే 'ఇన్ మెమోరియం' విభాగంలో విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావుకు అరుదైన గౌరవం దక్కింది. ఈ నివాళి కార్యక్రమంలో ఆయన పేరును స్మరించుకోవడం తెలుగు సినిమాకు దక్కిన అంతర్జాతీయ గుర్తింపుగా నిలిచింది.లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కోటతో పాటు బాలీవుడ్ దిగ్గజం ధర్మేంద్ర, సీనియర్ నటి సరోజాదేవి, ప్రముఖ నటుడు మనోజ్ కుమార్‌లను కూడా అకాడమీ స్మరించుకుంది. అకాడమీ అధికారిక వెబ్‌సైట్‌లోని గ్యాలరీలో ఈ నలుగురు భారతీయ తారల చిత్రాలను ప్రదర్శించి, వారి సేవలను ప్రపంచానికి గుర్తు చేసింది. భారతీయ నటుల జాబితాలో తొలుత కోట శ్రీనివాసరావు పేరును ప్రస్తావించడం విశేషం. 2025 జూలై 13న కన్నుమూసిన కోట శ్రీనివాసరావు, తన అద్భుతమైన నటనతో తెలుగు చిత్ర పరిశ్రమలో చెరగని ముద్ర వేశారు. విలక్షణ పాత్రలతో ప్రేక్షకులను మెప్పించిన ఆయన, తొమ్మిది నంది అవార్డులతో పాటు పద్మశ్రీ పురస్కారాన్ని కూడా అందుకున్నారు. వీరితో పాటు బంగ్లాదేశ్ నటి జయశ్రీ కబీర్, డాక్యుమెంటరీ ఫిల్మ్ మేకర్ ఎస్. కృష్ణస్వామికి కూడా అకాడమీ నివాళులర్పించింది. ప్రపంచ సినీ వేదికపై భారతీయ నటీనటులకు, ముఖ్యంగా తెలుగు నటుడికి ఈ స్థాయిలో గౌరవం దక్కడం పట్ల సినీ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కోట వంటి గొప్ప నటుడి సేవలను అంతర్జాతీయ వేదిక గుర్తించడం గర్వకారణమని పేర్కొంటున్నారు.

## పవన్ డైలాగ్స్ చెప్పి అలరించిన శ్రీలీల, రాశీ ఖన్నా

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకలో హీరోయిన్లు శ్రీలీల, రాశీ ఖన్నా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. యాంకర్ సుమ వారితో చిట్ చాట్ చేస్తూ పవన్ కల్యాణ్ సినిమాలోని డైలాగ్స్ చెప్పమని కోరగా, శ్రీలీల, రాశీ ఖన్నా తమదైన శైలిలో పవన్ కల్యాణ్ డైలాగ్ చెప్పి అభిమానులను అలరించారు. యూసఫ్‌గూడలోని పోలీస్ గ్రౌండ్స్‌లో నిన్న ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈవెంట్‌లో పవన్ కల్యాణ్, దర్శకుడు హరీశ్ శంకర్, నిర్మాతలు నవీన్ యెర్నేని, వై. రవి శంకర్, యాంకర్ సుమ కనకాల పాల్గొన్నారు. కాగా, 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రాన్ని మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే ఈ సినిమాకు బెనిఫిట్ షో ప్రదర్శించుకునేందుకు అనుమతి ఇచ్చింది.





# 'ఉస్తాద్ భగత్ సింగ్'... తమిళనాడులోని అన్ని ప్రాంతాల్లో రిలీజ్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. హరీశ్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికర అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడులోనూ భారీ ఎత్తున విడుదల చేయాలని నిర్మాతలు నిర్ణయించారు.ఉగాది పండుగ కానుకగా మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా తమిళనాడు పంపిణీ హక్కులను ప్రముఖ నిర్మాణ, పంపిణీ సంస్థ ఏజీఎస్ సినిమాస్ దక్కించుకుంది. ఈ మేరకు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అధికారికంగా ఓ ప్రకటన విడుదల చేసింది. పవన్ కల్యాణ్ సినిమాను తమిళనాడు వ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించడంతో అక్కడి అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రంలో పవన్ కల్యాణ్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత పవన్ కల్యాణ్, హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో 'ఉస్తాద్ భగత్ సింగ్'పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి.

# ఆస్కార్ వేదికపై అరుదైన 'టై'.. ఒకే అవార్డుకు ఇద్దరు విజేతలు!




ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవంలో ఓ అరుదైన, ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. 98 ఏళ్ల ఆస్కార్ చరిత్రలో కేవలం ఏడోసారి ఒకే కేటగిరీకి ఇద్దరు విజేతలుగా నిలిచి 'టై' నమోదైంది. ఈ ఊహించని పరిణామంతో డాల్బీ థియేటర్ ఒక్కసారిగా చప్పట్లతో మార్మోగింది. వివరాల్లోకి వెళ్తే, బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో అవార్డును ప్రకటించేందుకు నటుడు కుమాయిల్ నంజియాని వేదికపైకి వచ్చారు. విజేత పేరు ప్రకటించేందుకు ఎన్వలప్ తెరిచిన ఆయన, ఒక్కసారిగా మౌనంగా ఉండిపోయారు. అనంతరం, 'ఈ కేటగిరీలో టై అయ్యింది. ఇద్దరు విజేతలు ఉన్నారు' అని ప్రకటించడంతో సభలో ఆసక్తి నెలకొంది. ఈ అవార్డును 'ది సింగర్స్', 'టూ పీపుల్ ఎక్ఛేంజ్ సలైవా' చిత్రాలు సంయుక్తంగా గెలుచుకున్నాయి. ఈ సందర్భంగా కుమాయిల్ నంజియాని చమత్కరిస్తూ, 'షార్ట్ ఫిల్మ్ అవార్డు ఇవ్వడానికి రెట్టింపు సమయం పట్టడం విచిత్రంగా ఉంది' అన్నారు. దీనిపై హోస్ట్ కోనన్ ఓబ్రియన్ స్పందిస్తూ, 'ఈ టై వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆస్కార్ బెట్టింగ్ వేసిన 22 మిలియన్ల మంది పరిస్థితి ఏంటి?' అని జోక్ చేయడంతో సభలో నవ్వులు పూశాయి. ఈ అరుదైన ఘటన సినీ ప్రియులను ఎంతగానో ఆకట్టుకుంది.